18 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

**రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్**

ఆదివారం 16 మార్చి 2025 | పేజీలు : 10


## ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి



సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

వికారాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 15): ప్రజా సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు నెరవేర్చుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం వికారాబాద్ జిల్లాలోని మోమిన్ పెట్ మండ లంలోని కేసారం గ్రామంలో మిగతా 3లో

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 15): షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జన్మదిన వేడుకలను కార్యకర్తలు, నాయకులు ఘనంగా నిర్వహించారు. శని వారం షాద్‌నగర్ నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేని కలసి శుభాకాంక్షలు తెలి యజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించి తమ అభి మా నాన్ని చాటుకున్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కాంగ్రెస్ నాయ కులు రోగులకు పండ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేశారు. అంతేకాకుండా పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలతో పాటుగా సేవా కార్యక్రమాలు చేపట్టారు. మిగతా 2లో

# వాగులో వ్యర్థ జలాలు

- మేడ్చల్-శామీర్ పేట పెద్ద చెరువు కాలువ సమీపంలో వదులుతున్న పారిశ్రామిక వ్యర్థాలు
- నిత్యం వాహనాలలో పారిశ్రామిక వ్యర్థ జలాలను వదులుతున్న వైనం
- చేపలు చనిపోతున్నాయి: తలారి అశోక్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు




**మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 15) :** మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో గల పారిశ్రామిక వాడలోని వ్యర్థ జలాలను సెప్టిక్ ట్యాంక్ వాహనాలలో నింపి ఎవరికి అనుమానం రాకుండా వాగులలో వదులుతున్నారు. గృహాలలో సెప్టిక్ ట్యాంకులను క్లీనింగ్ చేస్తామంటూ మైకులు పెట్టి ప్రచారం చేస్తూ పారిశ్రామికవాడలో ఉన్న పరిశ్రమల నుంచి వ్యర్థ జలాలను రూ.2000 నుంచి రూ.3000 వరకు క్లీనింగ్కు వసూలు చేస్తు మేడ్చల్ - శామీర్ పేట పెద్ద చెరువు వాగు సమీపంలో ఉన్న ప్రైవేట్ భూములలో వదిలేస్తున్నారూ. మండలంలో సుమారు నాలుగైదు సెప్టిక్ ట్యాంకులు ఉండగా అందులో మిగతా 3లో

# అంతా మా ఇష్టం

- అనుమతులతో మాకు పనిలేదు
- పార్కింగ్ పేరుతో సెల్లార్లో ల్యాబ్ పరీక్షలు
- టారిఫ్ బోర్డు లేకున్నా అనుమతులు ఇచ్చిన వైనం
- అధికారుల అండదండలతో ఇష్టారాజ్యంగా నడుస్తున్న మెగా ఆసుపత్రి
- పట్టించుకోని జిల్లా వైద్యశాఖ అధికారులు






శంకర్పల్లి మేజర్ న్యూస్ (మార్చ్ 14) శంకర్పల్లిలో ఓ ఆసుపత్రి యజమాన్యం, అధి కారుల అండదండలతో తమ ఆసుపత్రిని ఇష్ట రాజ్యంగా కొనసాగిస్తున్నారు. శంకర్పల్లిలోని వ్యవసాయ మార్కెట్కు వెళ్లే దారిలో గల మెగా ఆసుపత్రి, తమ ఆసుపత్రిలోఎలాంటి టారిఫ్ బోర్డు లేకుండా ఆసు పత్రిని నిర్వహిస్తున్నారు. వచ్చే రోగులకు ఏ వైద్యా నికి ఎంత ఖర్చు వుతుందో తెలియకుండా, తమ ఇష్టా రాజ్యంగా డబ్బులు వసూలు చేస్తూ, జిల్లా వైద్య అధి కారులకు చేతులు తడుపుతూ ఆసు పత్రిని కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ నియమ నిబం ధనల ప్రకారం ప్రతి ఆసుపత్రిలో రోగులకు కనబ డేలా టారిఫ్ కోర్టు ఏర్పాటు చేస్తేనే ఆతుపత్రికి అనుమతులు ఉండాలని నిబంధనను తుంగలో తొక్కి, అధికారులు అండదండలతో మిగతా 2లో

## కాసులు కురిపిస్తున్న... అక్రమ మైనింగ్

-చెరువులను తోడేస్తూ మట్టిని స్టాక్ పెట్టుకుంటున్న ఇటుక వ్యాపారులు -యథేచ్ఛగా మట్టి తరలించి సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులు -అధికారులతో రహస్య మంతనాలు.. బేరాసారాలు కుదిరాకే పనులు వేగవంతం -ఏడాదికి ఒకసారి నామమాత్రంగా రసీదులేని రుసుం .. గుట్టలు గుట్టలుగా మట్టి నిల్వలు -అక్రమ మైనింగ్‌ను అరికట్టాలంటున్న ప్రజలు



3 లో

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని, చెరువులన్నీ కలిపి దాదాపు పది దాకా ఉన్నాయి. వీటిలో మైలమ్మ చెరువు, అంతారం చెరువులు పెద్దవి. మిగిలిన చెరువులు పంటలకు సాగునీరు అందిస్తున్నాయి. వీటి కింద వందల ఎకరాల పంటలు సాగు అవుతున్నాయి. చెరువుల్లో సాగునీటి నిల్వలే కాకుండా నల్లటి వండ్రు మట్టి కూడా ఉంది. ఇందులో మైలమ్మ చెరువుల మట్టిని ఇటుక బట్టీలు వ్యాపారులు ఇటుకలు తయారు చేయడానికి ఇష్టానుసారంగా తోడేస్తున్నారు. అక్రమ మట్టి పై నేటి దినపత్రిక సూర్య ప్రత్యేక కథనం కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 15):

# కొట్లాటలతో వెనుకబడుతున్న కోటపల్లి అభివృద్ధి

- మాజీ ఉప సర్పంచ్ జంగం సంగయ్యపై చేయి చేసుకున్న సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలు
- దాడి చేసిన వారిపై దుమ్మెత్తిపోస్తున్న గ్రామస్తులు

**కోట్ పల్లి, మేజర్ న్యూస్ మార్చి 15:** కోటపల్లి మండల కేంద్రంలో ఒకే పార్టీలో గ్రూప్ రాజకీయాలు రాను రాను వేడెక్కుతున్నాయి. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఉప సర్పంచ్ జంగం సంగయ్య తన పై జరిగిన దాడిని వివరిస్తూ కన్నీటి పర్యంతానికి గురయ్యారు. మండల కేంద్రంలోని 2వ వార్డులో వంద మీటర్ ల అండర్ డ్రైనేజ్ నిర్మాణం చేపట్టడానికి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ని కలిసి మాట్లాడగా అభివృద్ధి చేయడం మంచిదే అని సానుకూలంగా స్పందించారు. అట్టి పనులను ప్రారంభించేందుకు శుక్రవారం భూమి పూజ చేశారు. అయితే రాత్రి తొమ్మిదిన్నర పది గంటల సమయంలో మా కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు వచ్చి మమ్మల్ని అడగకుండా గ్రామంలో ఈ అండర్ డ్రైనేజ్ పనులు నువ్వు ఎలా చేపడుతావ్ అని ఇష్టమొచ్చినట్లు నా పైన దుర్భాశలాడుతూ చేయిచేసుకున్నారు. అక్కడితో ఆగకుండా ఎస్సిలను తిట్టినందుకు కొట్లాట చేసుకున్నామని గొడవతో సంబంధమే లేని ఒక ఎస్సి


విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఉప సర్పంచ్ సంగయ్య

వ్యక్తితో నా పై దౌర్జన్యంగా పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ చేయించారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అదేశానుసారమే గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది దీనిని జీర్ణించుకోలేక మా ఇంటిపైకి వచ్చి దాడి చేయడం ఎంతవరకు సమంజసం కావున ఈ విషయం పై పార్టీ పెద్దలు పోలీస్ లు ప్రత్యేక చొరవ చూపి నాది ఏమైనా తప్పు ఉంటే నన్నే శిక్షించండి లేకపోతే నా పై చేయిచేసుకున్న వారి పై చట్టరీత్య తగు చర్యలు తీసుకోవాలని ఆవేదనను వెళ్ళవచ్చారు.

**= ఎస్సై గఫర్ వివరణ :** కోటపల్లి మండల కేంద్రంలో 2వ వార్డులో మాజీ ఉప సర్పంచ్ జంగం సంగయ్య అండర్ డ్రైనేజ్ పైప్ లైన్ పనులు చేపట్టగా ఆ విషయంలో గొడవ మొదలై బందెయ్య, దినేష్ అనే వ్యక్తులు నా పై దాడి చేయడం జరిగిందని సంగయ్య కంప్లైట్ ఇచ్చారు. ఈ విషయంపై పూర్తిగా ఎంక్వైరీ చేసి నిజాలు ఎంటనేవి దర్యాప్తు చేస్తామని ఎస్సై గఫ్ఫర్ తెలిపారు.

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



***మొదటిపేజీ తరువాయి...*** కేశంపేటలో .. కేశంపేట మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి తాంద్ర విశాల శ్రావణ రెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్ మహిళా నేతలు ఎమ్మెల్యే జన్మదిన వే డుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ కల్మషం లేని నాయకుడు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అని, మహిళలకు అన్ని రంగాలలో ప్రాదాన్యతనిస్తూ వారి ఎదుగుదలకు తొడ్పాటునిస్తున్న వ్యక్తి అని కొనియాడారు. ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్బంగా కాంగ్రెస్ మాహిళా నేతలతో కలసి కేక్ కట్ చేసి సంబదురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అనసూయ, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పుష్పలత, నాయకురాలు రాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై గిరిజనులకు ట్రైనింగ్

- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- ట్రైకార్ చైర్మన్ బెల్యా నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న ట్రైకార్ చైర్మన్ బెల్యా నాయక్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 15): కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ట్రైకార్ చైర్మన్ బెల్యా నాయక్ పేర్కొన్నారు. శనివారం వికారాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్‌కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ నెల 18,19,20 మూడు రోజుల పాటు అనంతగిరి హరితా రీసార్ట్‌లో గిరిజనులకు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుందని అన్నారు. ఈ ట్రేనింగ్ కార్యక్రమానికి రాష్ట్ర స్థాయి ముఖ్య నేతలు హాజరవుతారన్నారు. గిరిజన నాయకులకు, కార్యకర్తకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు వివిధ సంక్షేమ పథకాలపై ట్రైనింగ్ నిర్వహించడం జరుగుందన్నారు. అదేవిధంగా రాజకీయా విషయాలపై చర్చలు జరపడం జరుగుందన్నారు. ఈ మూడు రోజులు జరిగే కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి గిరిజన నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. అనంతరం గత మూడు రోజుల క్రితం స్పీకర్ ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యాలను ఆయన ఖండించారు. వెంటనే జగదీశ్వర్ రెడ్డి సభ్యత్వాన్ని శాశ్వతంగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివరామ్ నాయక్, రవీందర్ నాయక్, విఠల్ నాయక్, నరేందర్‌నాయక్, కోట్ల నాయక్, లింగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంతా మా ఇష్టం



***మొదటిపేజీ తరువాయి...*** పర్మిషన్లు తీసుకొని ఆసుపత్రి కొనసాగిస్తున్నారు. అంతేకాకుండా ఆసుపత్రి బిల్డింగ్ సెల్లార్లో టూ వీలర్ పార్కింగ్ పేరుతో, ప్రభుత్వ నియమా నిబంధనలకు విరుద్ధంగా ల్యాబ్లను కొనసాగిస్తున్నారు. ఇంతకుముందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ గత పది రోజుల క్రిందట మెగా ఆస్పత్రిని సందర్శించినా, ఆసుపత్రిలో టారిఫ్ బోర్డు మరియు పార్కింగ్ సెల్లార్లో ల్యాబ్ లు నిర్వహించిన పట్టించుకోకపోవడం వైద్యాధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా మారింది. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు శంకరపల్లి లోని మెగా ఆసుపత్రిలో జరుగుతున్న తతంగాన్ని కట్టడి చేయాల్సిన అవసరం ఉందని పలువురు ప్రశ్నిస్తున్నారు. జిల్లా వైద్యాధికారులకు ముడుపులు అందుతుండడంతోనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని, ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని పరువులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ చైతన్య రెడ్డిని సంప్రదించగా, తాము టారిఫ్ బోర్డును ఏర్పాటు చేయలేదని, సాఫ్ట్ కాపీని ఎవరైనా రోగులు అడిగితే ఇస్తామని తెలిపారు. సెల్లార్లో ల్యాబ్ పరీక్షలు జరపవచ్చని, మాకు పర్మిషన్ ఉందని తెలిపారు. గత పది రోజుల కిందటనే డిప్యూటీ డిఎంహెచ్వో తమ ఆసుపత్రిని సందర్శించారని, ఇలాంటి విషయాలపై వారికి ఏమీ తెలపలేదని అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం ప్రైవేటు ఆసుపత్రులు నిర్వహించకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం..... డిప్యూటీ డిఎంహెచ్ఓ నాగేంద్రబాబు....అన్ని ప్రైవేట్ ఆస్పత్రులు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారమే ఆసుపత్రి నిర్వహించాలని, నిబంధనలను ఉల్లగించి ఏలాంటి చర్యలు చేపట్టిన కఠిన చర్యలు తప్పవని అన్నారు. మెగా ఆసుపత్రి విషయంపై సూర్య ప్రతినిధి ఆయనను సంప్రదించగా, తాము ఆసుపత్రిని సందర్శించి ప్రభుత్వ నియమనిబంధన ప్రకారం ఎలాంటి అవకతవకలు ఉన్న ఆసుపత్రి పై కఠిన చర్యలు తప్పవని అన్నారు.




# 100 గజాల రోడ్డు కబ్జా – అధికారుల వైఖరిపై ప్రజల్లో ఆగ్రహం




కీసర,మేజర్ న్యూస్,(మార్చి 15): దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకూ పెరుగుతున్నా, అధికారులు మాత్రం నిర్వీర్యంగా చూస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. కీసర గ్రామం సర్వే నంబర్ 195లో ఓ ప్లాట్ యజమాని ప్రభుత్వ అధికారులతో ఉన్న అనుబంధాన్ని చూపిస్తూ, తన ఇంటి ముందు ఉన్న దాదాపు 100 గజాల రహదారి స్థలాన్ని కబ్జా చేసుకుని గేటు నిర్మించుకున్నాడు.

ఈ అక్రమ చర్యలపై అధికారులకు సమాచారం ఉన్నప్పటికీ, కబ్జాదారుడి సంబంధాలు కారణంగా ఎలాంటి చర్యలు తీసుకోకుండా చేతులెత్తేశారు. “ఇది కబ్జానే అయినా, నాకు అధికారులు తెలుసు, వారి విధానాలు తెలుసు” అంటూ సదరు వ్యక్తి మున్సిపల్ సిబ్బందిని తిప్పికొడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కీసర గ్రామ పంచాయతీ మున్సిపల్‌లో విలీనం అయిన తర్వాత పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయం దూరంగా ఉండటంతో, ఇక్కడ పనిచేసిన పాత అధికారులు మౌనం పాటిస్తూ, కబ్జాదారులకు అండగా నిలుస్తున్నారని ఆరోపిస్తున్నారు.

**ప్రశ్నించాల్సిన సమయం వచ్చింది:**

ఈ అక్రమ నిర్మాణాలపై అధికారులు తక్షణమే స్పందించకపోతే, ప్రజలు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టాలని స్థానిక కాలనీ వాసులు హెచ్చరిస్తున్నారు. ప్రజా ప్రయోజనాలను గాలికొదిలేసిన అధికారుల తీరుపై జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# నేడు మారేపల్లిలో ఆర్యామైసమ్మ జాతర


పెద్దేముల్ మండల మారేపల్లి గ్రామ శివారులో వెలసిన ఆర్య మైసమ్మ దేవాలయం

పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 15): నేడు (అదివారం) పెద్దేముల్ మండల మారేపల్లి గ్రామ శివారులోని మిని ఆర్యమైసమ్మ జాతర నిర్వహించడం జరుగుతుందని గ్రామ ప్రజలు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 5 గంటలకు అమ్మ వారికి అభిషేకం , 11-00లకు అన్నధానం, సాయంత్రం 4గంటలకు అమ్మ వారికి బోనాలు తీయడం జరుగుతుందన్నారు. అందుకు మండల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మ వారి జాతరను విజయవంతం చేయాలని కొరారు. ప్రతి ఏటా అమ్మ వారికి జాతరతో పాటు బోనాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. మారేపల్లి గ్రామ ప్రజలతో పాటు పెద్దేముల్, జనగాం, గాజీపూర్, బుద్దారం, ఓగ్లాపూర్, ఇందోల్, కోటపల్లి, అన్నసాగర్, నాగసముందర్‌తో పాటు మంబాపూర్ తదితర గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గోనటం జరుగుతుందన్నారు.


పూజలు అందుకుంటున్న అమ్మ వారు.

# కాసులు కురిపిస్తున్న... అక్రమ మైనింగ్

**● చెరువులను తోడేస్తూ మట్టిని స్టాక్ పెట్టుకుంటున్న ఇటుక వ్యాపారులు ● యథేచ్ఛగా మట్టి తరలించి సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులు ● అధికారులతో రహస్య మంతనాలు.. బేరాసారాలు కుదిరాకే పనులు వేగవంతం ● ఏడాదికి ఒకసారి నామమాత్రంగా రసీదులేని రుసుం .. గుట్టలు గుట్టలుగా మట్టి నిల్వలు ● అక్రమ మైనింగ్‌ను అరికట్టాలంటున్న ప్రజలు**

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 15):** చెరువుల మట్టిని తోడేసి తరలించేందుకు ఇటుకబట్టీ ల నిర్వాహకులకు ఎలాంటి అనుమతులు లేవు. అయినా సరే బట్టీల యజమానులది ఇష్టారాజ్యమై పోయింది. కనీసం సంబంధిత అధికారుల అనుమతి తీసుకోవాలన్న ఆలోచన కూడా ఇటుక బట్టి నిర్వాహకులకు రావడం లేదు. చెరువులను తవ్వుకోడానికి ఇటుక బట్టిల వారికి ఎవరు అనుమతిచ్చారన్నది జగమెరిగిన రహస్యం. వేసవికాలంలో చెరువులు ఎండిపోగానే ఇటుక బట్టి యజమానులు ఒక్కసారిగా లేచి కూర్చుంటున్నారు. మట్టిని ఎలా తవ్వుకోవాలని పథకాలు వేస్తారు. ఇందుకోసం ఎవరిని ఆశ్రయించాలో? వారిని ఆశ్రయించి వారికి ముట్ట చెప్పాల్సిన, ముడుపులు ముట్ట చెప్పి యదేచ్ఛగా జెసిబి లు పెట్టి చెరువులను అందరికీ కాసుల వాటాలు:-చెరువుల మట్టిని తవ్వుకుంటున్నారు.

ఇటుక బట్టీల యజమానులు తారతమ్యం లేకుండా సమన్యాయం చేస్తున్నారు. అందరికీ కాసుల వాటాలు ఇస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిన్న అధికారుల నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు వరకు ఎవరికీ ఇవ్వాల్సిన వాటా వారికి ఇస్తున్నట్లు పక్కా సమాచారం. సంబంధిత శాఖ సిబ్బంది నుండి అధికారుల వరకు ముడుపులు ముడుతున్నట్లు తెలుస్తోంది. వాళ్ళు ఎవరు అనేది ముడుపులు తీసుకునే వారికి, ఇచ్చే వారికి మాత్రమే తెలుసు.అందుకే ఇటుకబట్టీలు యజమానులు పట్టపగలు టాక్టర్లలో మట్టిని తరలిస్తున్న పాలకులు కానీ, అధికారులు కానీ పట్టించుకోకపోవడం వల్ల ప్రజలకు వస్తున్న అనుమానాలు నిజమనిపిస్తోంది.



ట్రాక్టర్ల ద్వారా మట్టిని సేకరిస్తున్న అక్రమార్కులు

పలుమార్లు ఫోన్ల ద్వారా, లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన ఆ లేఖలన్నీ బుట్ట దాఖల వుతున్నాయి. మట్టి స్టాకు పెట్టుకుంటున్న బట్టీలి యజమానులు:-చెరువులను తోడేసి తరలించి బట్టీల యజమానులు మట్టిని స్టాకు పెట్టుకున్నారు. అయితే ఆ స్టాకు అంతా ఇంతా కాదు ఏకంగా సంవత్సరానికి సరిపడా


మట్టి ద్వారా తయారు చేస్తున్న ఇటుకలు

స్టాకు ఇటుక బట్టీల వద్ద ఉంది. ఎవరైనా ఈ స్టాక్ నుచూస్తే బిత్తర పోయి కళ్ళు తిరిగి పడాల్సిందే. కళ్ళెదుట అంత స్టాకు కనిపిస్తున్నా? పాపం పాలకులు, అధికారులు కళ్ళు మూసుకొని తిరుగుతున్నారు. పొరపాటున చూస్తే వాళ్ల ఆదాయంలో మట్టిపడు తుంది. చేతికందాల్సిన ఆమ్యామ్యా అందకుండా పోతుంది. అందుకనే వారు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఒక్కసారి తరలించిన మట్టిని ఏడాది పొడుగునా ఇటుకలు తయారీకి వాడుతున్నారు. చెరువులో మట్టి తోడేందుకు ముందే ఎవరిని కలవాలో? వారిని కలిసి అన్ని తంతులు ముగించుకుంటారు. ముఖ్యంగా సంబంధిత అధికారులతో రహస్య కాసుల మంతనాలు జరుపుతారు. వారితో భేరాసారాలు పూర్తయిన వెంటనే అజ్ఞాతవాసి వచ్చి కాసులు ముట్టజెప్పి వెళుతుంటాడు. ఆ తరువాత ఇటుక బట్టీల వారు మట్టి తవ్వకం రవాణా చేయడం మొదలు పెడతారు. అందుకే ఇటుక బట్టీల వారిని ప్రశ్నించే నాథుడే కరువయ్యాడు. ఆదేమిటి అంటే అంతా కాసులయవ్వారం అని తెలిసి పోయింది.

మండలంలోని ఇటుక బట్టి తయారీలో యజమానులు ఏడాదికోసారి పాలకులకు అధికారులకు రసీదు లేని రుసుము చెల్లించాల్సిందే. ఇటుక బట్టీల తయారీ కేంద్రాల వద్ద చూస్తే మట్టి గుట్టలు గుట్టలుగా ఉంటు ఒక్కొక్క బట్టి వద్ద దాదాపు వంద లారీల మట్టి గుట్టలుగా వేసి ఉంచారు. కాబట్టే అందరి చేతులు తడుపుతున్నారు. మట్టి గుట్టలను చూస్తుంటే చిన్న సైజు మట్టి కొండల కనిపిస్తున్నాయి. ఇంత మట్టి చెరువుల నుండి తోడి నిలువ పెట్టుకోవడం వల్ల బట్టి యజమానులకు సంవత్సరానికి లక్షల్లో ఆదాయం ఉంటుంది అందువల్లనే వీరు అనతి కాలంలో కోట్లకు పడగలెత్తారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమ సొమ్ముతో ఇటుక బట్టి వ్యాపారులు రియల్ దందాలు కూడా కొనసాగిస్తున్నారు. కానీ వీరి వల్ల చెరువులన్నీ గుంతల మయమై పోతున్నాయి. ఇప్పటికైనా కళ్ళకు కట్టుకున్న అవినీతి గంతలను విప్పి పాలకులు, అధికారులు ఇటుక బట్టి మాఫియాను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు.


# వాగులో వ్యర్థ జలాలు



పారిశ్రామిక వ్యర్థ జలాలతో రోడ్డుపైన వెళ్తున్న సెప్టిక్ ట్యాంక్ వాహనాలు

మొదటిపేజీ తరువాయి...

టీఎస్12 యూబి7946, టీఎస్12 యూబి7022 అనే నంబర్లు గల సెప్టిక్ ట్యాంక్ వాహనాలు పారిశ్రామిక వ్యర్థ జలాలతో నిత్యం తిరుగుతూ ఉన్నాయి. సెప్టిక్ ట్యాంకుల్లో ఉన్నటువంటి వ్యర్థ పదార్థాలను ఎవరైనా తొలగించుకోవాల్సిందే కానీ ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ క్లీనింగ్ కోసం రావల్సిన ట్యాంకర్ల నిర్వాహకులు పారిశ్రామిక వ్యర్థ జలాలను వదిలేస్తున్నారు. పూడూరు, రాజబోల్లారం గ్రామ శివారు ప్రాంతాల్లో ఎక్కువగా జరుగుతుంది. సాగునీటి కాలవలు ఎక్కడైతే ఉంటాయో అక్కడ సెప్టిక్ ట్యాంక్ వాహనాలు నిలిపి వాహనంలో ఉన్న వ్యర్థ జలాలను వాగుల పక్కన పైపుల ద్వారా వదిలిపెడుతున్నారు. సెప్టిక్ ట్యాంకర్లో ఉన్నటువంటి ఈ పారిశ్రామిక వ్యర్థాలు వదిలి వేయడం వల్ల పర్యావరణం దెబ్బతింటుంది. ఆ సమయంలో అటువైపుకు వెళ్లే వారు ముక్కు మూసుకుని వెళ్లాల్సి వస్తుంది. దుర్గంధమైన వాసన వెద జల్లుతుంది. సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ చేసే కంటే హానికరమైన విషపూరితమైన వ్యర్థాలను ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ వదిలేసి వెళ్లే వారికి డబ్బులు వస్తుండగా ప్రజలకు రోగాలు వస్తున్నాయి. తద్వారా భూగర్భ జలాలు కలుషితం అవడమే కాకుండా విషవాయువులు గాలిలో కులుస్తున్నాయి. దూర ప్రాంతంలోకి సెప్టిక్ ట్యాంకులు తీసుకువెళ్లి వ్యర్థాలు వదిలి వేయవలసి ఉండగా సెప్టిక్ ట్యాంక్ యజమానులు ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడు తున్నారు. ఇలాంటి వారిపై మేడ్చల్ పురపాలక సంఘం కమిషనర్ బట్టు నాగిరెడ్డి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని గ్రామీణ ప్రాంత ప్రజలకు అంటున్నారు.



**చేపలు చనిపోతున్నాయి :** తలారి అశోక్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు

మేడ్చల్ మండల పరిధిలో ముదిరాజ్ కులస్తులు తమ కులవృత్తి అయిన చేపల సాగు విషయంలో అష్టకష్టాలు పడుతుంటే కొందరు స్వార్థపరులు పారిశ్రామిక వ్యర్థాలను సెప్టిక్ ట్యాంక్ వాహనాలలో నింపి మేడ్చల్-శామీర్ పేట పెద్ద చెరువు కాలువలో పారబోయడంతో చేపలు మృత్యువాత పడి ముదిరాజ్ కులస్తులు రోడ్డున పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి సదరు వాహన యజమానులపై కేసు నమోదుచేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 15):కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల కాంప్లెక్స్ లో శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నర్సింలు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయ బృందంనరేష్, ఆనంద్, వీరేశం, రాములు శిక్షణ ఫౌండేషన్ సభ్యులు చిరంజీవి, నవీన్ కుమార్, యాదగిరి, శ్రీశైలం, భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందిస్తున్న దృశ్యం

## ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

మొదటిపేజీ తరువాయి...

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించారు.మర్పల్లి మండలంలోని సిరిపురం గ్రామంలో ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ... మార్చి01 నుంచి మార్చి నెల చివరి వరకు రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నామన్నారు. స్థానిక సమస్యలు పరిష్కరించడంలో గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. కేసారం గ్రామంలో పర్యవేక్షించి ప్రజా సమస్యలు తెలుసుకునే క్రమంలో గ్రామంలోని దాదాపు 600 కుటుంబాలకు ఇళ్ల స్థలాలు లేవని, కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఇళ్ల స్థలాలతోపాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు సాగు చేస్తున్న భూమికి పట్టాలు ఇవ్వాలని కోరారు. చెరువులను సైతం కబ్జాలు చేస్తున్నారని, రైతుల పొలాల నుంచి దౌర్జన్యంగా బాటలు తీస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. రాజకీయ నాయకుల అండ దండాలతోనే కబ్జాకోరులు రెచ్చిపోతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చోద్యం చూస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ బీసీలకు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని, విద్య,వైద్యానికి 20 శాతం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే ధర్నాలు నిరాహార దీక్షలు ప్రభుత్వ కార్యాలయాల ముట్టడి చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోడీ దక్షిణాది రాష్ట్రాలకు నిధులు కేటాయించకుండా పక్షపాతం చూపుతున్నారని ఆరోపించారు. కేంద్రం రైతులకు ఎరువుల సబ్సిడీ తగ్గించిందని, రైతులకు,కార్మికులకు, కర్షకులకు వ్యతిరేకంగా ప్రధాని వ్యవహరిస్తున్నారని అన్నారు. కుల నిర్మూలన లక్ష్యంగా తమ పని చేస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్.మహిపాల్,జిల్లా ఇంచార్జి వెంకట్రాములు,వ్యవసాయ సంఘం అధ్యక్షులు వెంకటయ్య,గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీను నాయక్ తదితరులు ఉన్నారు.

## ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలి

**● జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్**


సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్

వికారాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 15): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ పేర్కొన్నారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయాన్ని సందర్శించి వివిధ సెక్షన్లను పరిశీలించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై వెంకటరమణ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ డాక్టర్ రవీంద్ర యాదవ్‌తో వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు గురించి చర్చించారు. అదేవిధంగా జూమ్ మీటింగ్ ద్వారా జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరుగుచున్న లీకేజీ మరమ్మతులు, ప్లంబింగ్ మరియు ఎలక్ట్రికల్ రిపేరులు, నీటి సరఫరా, నీటి నిల్వ ట్యాంకులు మరియు రోగులు వేచి ఉండే ప్రాంతంలో కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. సిబ్బంది అందరూ కూడా విధులకు సమయానికి హాజరు కావాలని, ప్రజలకు అవసరమైన ఆరోగ్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ప్రస్తుతం అమలు అవుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు ఈ నెల చివరి నాటికి నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు.

## విజయశాంతికి హోం మంత్రి పదవీ ఇవ్వాలి

**ఆర్.నాగప్ప, కుర్వ సంఘం జిల్లా కార్యదర్శి**



కొడంగల్, మార్చి 15 (మేజర్ న్యూస్): తెలంగాణ మలి దశ ఉద్యమంలో ఎందరో నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రజాస్వామ్య బద్ధంగా పోరాటాలు చేయగా అందులో సినీ నటి విజయశాంతి కూడా కీలక పాత్ర పోషించారని కుర్వ సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శి ఆర్.నాగప్ప శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్రంలో పదేళ్ల పాటు కేసీఆర్ నాయకత్వంలో బీసీలకు న్యాయం జరగలేదన్నారు. త్వరలో జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో బీసీ మహిళ అయిన ఎమ్మెల్సీ విజయశాంతికి సీఎం రేవంత్‌రెడ్డి హోం మంత్రి పదవీ ఇచ్చి సముచిత స్థానం కల్పించాలని ఆయన కోరారు.

# అఖిలపక్ష నాయకులకు సమయం ఇవ్వని ఇంచార్జ్ మంత్రి

▶▶ మా 9 గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలని ఆవేదన ▶▶ మంత్రి శ్రీధర్ బాబు నివాసం వద్ద పడిగాపులు ▶▶ నిరాశతో వెనుదిరిగిన అఖిలపక్ష నాయకులు ▶▶ తొమ్మిది గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపడంలో సీఎం దృష్టికి తీసుకెళ్తా ▶▶ మాజీ ఎమెమల్యే కేఎల్ఆర్ హామీ



కందుకూరు, మేజర్ న్యూస్ (మార్చి 15): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 56 రెవెన్యూ గ్రామాలతో ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేయనుంది. దీనిలో భాగంగా కందుకూరు మండలంలోని 35 గ్రామపంచాయతీలు ఉండగా 26 గ్రామపంచాయతీలను ఫ్యూచర్ సిటీలో కలపడానికి ప్రభుత్వ జీవో జారీ అయింది. మిగిలిన 9 గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలని ఆయా గ్రామ పార్టీల నాయకులు, ప్రజలు తమ ఆవేదనను తెలియపరుస్తున్నారు. ఈనెల 12 13 వ తేదీలలో శ్రీశైలం రహదారి నేదునూరు గేటు వద్ద ధర్నా నిర్వహించి కందుకూరు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కు వినతి పత్రం అందజేశారు. కందుకూరు మండల కేంద్రానికి సమీపంలో ఉన్న మా గ్రామాలను (ఫోర్త్ )ఫ్యూచర్ సిటీలో కలపాలని తమ ఆవేదనను తెలియజేశారు. ఈ మేరకు శనివారం తొమ్మిది గ్రామాలు నేదునూరు,బాచూపల్లి,పులిమామిడి, ధన్నారం, చిప్పలపల్లి, జైత్వారం, మురళీనగర్,పెద్దమ్మ తండా, దావుద్ గూడ తండా గ్రామాల అఖిలపక్ష నాయకులు మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకే రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి, ఐటీ శాఖ మంత్రి ,ఫ్యూచర్ సిటీ వైస్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ బాబును మినిస్టర్ క్వార్టర్స్ లో కలవడానికి వెళ్లారు. మంత్రి వీరిని చూసి చూడనట్లుగా ఇంటి నుంచి వెళ్లిపోవడంతో నాయకులు నిరాశతో వెనుతిరిగారు. కార్యక్రమంలో 9 గ్రామాలు నాయకులు పాల్గొన్నారు.

★అసెంబ్లీలో మంత్రి శ్రీధర్ బాబుతో కేఎల్ఆర్ చర్చ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యమంత్రి ప్రత్యేక అధికారి శేషాద్రి తో కందుకూరు మండలంలోని కొన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటిలో కలిపేందుకు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి చర్చించారు.గ్రామాల నుంచి వస్తున్న వినతులను మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లారు.

అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మినిస్టర్ క్వార్టర్ నుంచి నేరుగా బడ్జెట్ సమావేశాలకు వెళ్లి ఫోర్త్ సిటీలో కలపాల్సిన గ్రామాలను మంత్రి శ్రీధర్ బాబు గారు, ముఖ్య అధికారి శేషాద్రి కిచ్చెన్నగారు వివరించారు.తప్పకుండా గ్రామస్తుల కోరికను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఫోర్త్ సిటీలో కలిపేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుకోవాలి






చేవెళ్ల, మేజర్న్యూస్(మార్చి 15): మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుకోవాలని చేవెళ్ల ఎంఈవో పురందాస్, గుడిమాల్కపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కె.పాండుయాదవ్ అన్నారు. శనివారం చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల కోసం ప్రభుత్వం ఆర్టిఫిషయల్ ఇంటలిజెన్స్ (ఏఐ) అనే కార్యక్రమం ద్వారా విద్యార్థులకు కంప్యూటర్స్ తరగతులు నిర్వహణ కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అందించేందుకు మండలానికి ఒక పాఠశాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి విద్యార్థులకు కంప్యూటర్ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మానవ మేదస్సుకు సమానమైన శక్తి కలిగి విభిన్న పనులను చేసే విధానం విద్యార్థులకు నేర్పించడం జరుగుతుందన్నారు. ప్రపంచాన్ని వేగంగా మార్చుతున్న శక్తివంతమైన టెక్నాలజీ ద్వారా అనేక అవకాశాలు, సవాళ్లు కంప్యూటర్ ద్వారా వివరించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్ కోసం ప్రభుత్వం చేపట్టిన ఏఐ విధానం రానున్న రోజుల్లో మరిన్ని పాఠశాలలకు విస్తరింపజేస్తుందన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మెన్ జాకీర్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# లయన్స్ క్లబ్ సభ్యులు జహంగీర్అలీ ఆధ్వర్యంలో రాగి అంబలి పంపిణీ




కడ్తాల్, మేజర్న్యూస్ (మార్చి 15): లయన్స్క్లబ్ ఆఫ్ ఆమనగల్లు సభ్యులు మహ్మద్ జహంగీర్ అలీ తన తల్లిదండ్రులు దివంగత అల్హాజ్ మహమ్మద్ బాసిత్అలి, ఖైరున్నిసా బేగంల జ్ఞాపకార్థం కడ్తాల్ మండల కేంద్రంలో ప్రజలకు ఉచితంగా రాగి అంబలి పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. స్థానిక కమాన్ వద్ద ఈనెల 23వరకు కొనసాగే అంబలి కేంద్రాన్ని శనివారం లయన్స్ క్లబ్ సభ్యులు గోవర్ధన్రెడ్డి, ఆమనగల్లు మార్కెట్కమిటి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్రెడ్డి, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, స్థానిక నాయకులు హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా జహంగీర్అలీ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు జిల్లా మాజీ గవర్నర్ జి.చెన్నకిషన్రెడ్డి పర్యవేక్షణలో ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ వేసవికాలంలో కూడా అంబలి కేంద్రాన్ని ఏర్పాటుచేయడం జరుగుతున్నట్లు తెలిపారు. వేసవి ఎండలతో పాటు రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఈనెల 23 వరకు తన కుటుంబీకుల ఆధ్వర్యంలో ఉదయం 10-30 గంటల నుండి అంబలి కేంద్రాన్ని నిర్వహించడం జరుగుతున్నట్లు జహంగీర్ అలీ తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు, బాటసారులు, వివిధ ప్రాంతాల ప్రయాణీకులు సద్వినీయోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం అధ్యక్షులు పిప్పల వెంకటేష్, నాయకులు నేతి ప్రభు లింగం, ఇమ్రాన్ బాబా, గూడ రాజేందర్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిజంపై సీఎం వాఖ్యలు సమర్దనీయం

## మెయిన్స్ట్రీమ్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు



ఫరూఖ్నగర్, మేజర్న్యూస్ (మార్చి 15): జర్నలిజంపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వాఖ్యలు సమర్ధనీయమని, సమాజంలో జర్నలిస్టుల ముసుగులో కొందరి విపరీత దోరణి కారణంగా నిజమైన జర్నలిస్టులకు గౌరవం దక్కడంలేదని షాద్నగర్ మెయిన్ స్ట్రీమ్ ప్రింట్ మీడియా అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం అన్నారు. శనివారం స్థానిక మీడియాతో మాట్లాడుతూ ఎవరు పడితే వారు జర్నలిస్టులుగా చలామణి అవుతూ ఏది పడితే అది మాట్లాడుతున్నారని అన్నారు. ఒకరు యూట్యూబ్, మరోకరు ఆన్లైన్ ఎవరు ఏ ట్యూబో తెలియని పరిస్తితి నెలకొందని అన్నారు. ఇలాంటి వాటికి పులిస్టాప్ పెట్టాలని అసెంబ్లీలో సీఎం ప్రస్థావించినట్లు సమాజంలో జర్నలిస్టుల మాటున అక్షరం రాని వారు తమ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సమాజంలో మీడియాకు, సోషల్ మీడియాకు ఏం తేడా ఉందో ప్రభుత్వమే విషదీకరించి వాస్తవాలు భహిర్గతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు జర్నలిస్టు సంఘాల నాయకులు సైతం ముందుకు వచ్చి మీడియా విలువలు కాపాడే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా కొన్ని జర్నలిస్టు సంఘాలు తమ సంఘాల సభ్యత్వం పెంచుకోవడం కోసం ఎవరంటే వారికి అర్హత లేకున్నా సభ్యత్వాలు ఇస్తున్నారని, ఇలాంటి పద్ధతి ద్వారా సమాజంలో జర్నలిజం ఉనికికే ప్రమాదం పొంచిఉందన్నారు. జర్నలిస్టు సంఘాలు తమ సంఘంలో సభ్యత్వం ఇచ్చే క్రమంలో సదరు వ్యక్తి విద్యార్హత, పూర్వాపరాలు విచారించి స్పష్టమైన విదానం పాటిస్తే మంచిదని వారి అభిప్రాయం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ఈ విషయమై ముఖ్యమంత్రి చెప్పినట్లు చర్చ జరగాలని, అందుకు జర్నలిస్టుల శ్రేయస్సు కోరే జర్నలిస్టు సంఘాలు సహకరించాలని కోరారు.

# ఘనంగా కాన్షీరాం 91వ జయంతి వేడుకలు

## ఆరుట్లలో డీఎస్పీ ఆధ్వర్యంలో కాన్షీరాం జయంతి



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 15) : మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో శనివారం డీఎస్పీ ఆధ్వర్యంలో బహుజన సిద్ధాంతకర్త కాన్షీరాం 91వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎస్పీ జిల్లా కో-కన్వీనర్ పి. శేఖర్, మండల కన్వీనర్ ప్రదీప్ మహరాజ్ హాజరై మాట్లాడుతూ.. భారతదేశ రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకున్న కాన్షీరాం ఈ దేశ జనాభాలో మెజార్టీగా ఉన్న బహుజనులకు రాజ్యాధికారం కావాలని కలలు గన్న మహోత్తమైన నాయకుడని కొనియాడారు. ఓటు హమారా రాజ్ తుమారా నహి చలేగా నహి చలేగా అంటూ దేశంలోని బహుజన దళిత వర్గాలకు రాజ్యాధికారం కోసం తుది శ్వాస వరకు పోరాడిన యోధుడు కాన్షీరాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంజిత్, కొండిగారి శ్రావణ్ , లింగస్వామి, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థికి 2500 చేయూత..



మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 15)ః మణికొండ మున్సిపల్లోని ప్రభుత్వ పాఠశాలలో 2023-24 సంవత్సరం బ్యాచ్ పదోవ తరగతిలో మొదటి ర్యాంక్ సాధించిన డి. కృషివంత రామచంద్రవర్మకి చెవెళ్ల ఎంపి. కొండా విశ్వేశ్వర్రెడ్డి తండ్రి కొండా మాధవరెడ్డి సంస్థ ద్వారా 2500రూపాయల చెక్కును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మనికొండ మున్సిపల్ మాజీ వైస్చైర్మన్ నరేందర్రెడ్డి, స్కూల్ ప్రధానోపాధ్యాయులు నిరంజన్రెడ్డి, బిజెపి ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు జె. సిద్దప్ప, మున్సిపల్ అధ్యక్షులు బి. రవికాంత్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరి పంటలు ఎండి పోతున్నాయ్..
# కోటపల్లి నీరు వదలండి సార్...

● కొండాపూర్ చెరువులో భారిగ తగ్గిన నీటి మట్టం ● నీరు అందక బీటలు వారు తున్న వరి పంటలు ● కోటపల్లి ప్రాజెక్టు నీటిని కొండాపూర్ చెరువుల్లోకి వదులాలని అధికారులకు రైతుల వినతి ● చెరువు ఎండి పోవడంతో అల్లాడుతున్న ఆయకట్టు రైతన్నలు ● శనివారం వికారాబాద్ లో ఇరిగేషన్ అధికారులను కలసిన కొండాపూర్ రైతు



పెద్దేముల్ మండల కొండాపూర్ చెరువుల్లో తగ్గిన నీటి మట్టం



శనివారం వికారాబాద్‌లో అడీషనల్ కలెక్టర్‌ను కలసి
కోటపల్లి ప్రాజెక్టు నీరు వదులాలని తెలియచేస్తున్న రైతన్నలు

పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 15):

వరి పంటలు ఎండి పోతున్నాయ్...కోటపల్లి ప్రాజెక్టు నీటిని చెరువుల్లోకి వదిలి వరి పంటలను కాపాడాలంటు శనివారం పెద్దేముల్ మండల కొండాపూర్ రైతులు వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో అడీషనల్ కలెక్టర్‌లింగ్యానాయక్‌ను సీపీఐ (ఎంయల్) న్యూ డెమోక్రసీ తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రెంట్‌తో పాటు పలువురు రైతులు కలసి వినతి పత్రం అందచేశారు. పెద్దేముల్ మండల కొండాపూర్ చెరువుల్లో నీరు ఎండి వరి పంటలు పాడవుతున్నాయని వాపోవడంతో వెంటనే స్పందించిన లింగ్యానాయక్ ఇరిగేషన్ డీఈకి ఫోన్ ద్వార నీరు వదులాలని ఆదేశించారు. 24గంటల్లో నీరు వదులటం జరుగుతుందని చెప్పడంతో రైతులు వెనుతిరిగారు. త్వరలో కోటపల్లి ప్రాజెక్టు నీటిని వదులాలని, నీరు వదులక పోతే చెరువుల్లో నీటి మట్టం తగ్గి సుమారు 90 ఎకరాల వరకు సాగవుతున్న వరి పంటలు ఎండి పోతే తమ భతుకులు రోడ్డు పాలు తప్ప మరో మర్గాం లేదని వాపోతున్నారు. సుమారు 40 రోజులు దాటితే తమ పంటలు చేతికి వచ్చె అవకాశం ఉందని అంటున్నారు. దిన దిన మండల చెరువులో నీరు తగ్గడంతో ఆయకట్టు రైతులు అల్లాడుతున్నారు. వర్షా కాలంలో చెరువుల నిండు కుండల మారడంతో అన్నదాతలు మురిసి పోయారు.యాసంగి పంటలు సంతోషంగా సాగుచేసుకోవచ్చని సంతోషించారు. వరి నాటిన రెండు నెలలకే కొండాపూర్ చెరువుల్లో భారిగ నీరు 80శాతం వరకు తగ్గడంతో రైతన్నలు ఏమి చేయాలన్న ఆలోచనలో పడ్డారు. తమకు కోటపల్లి చెరువు నీరు తప్ప మరో మార్గం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ చెరువు కింద వ్యవసాయ బోరులు కూడ లేవు. ఉన్న సాగు భూమి చెరువు కింద ఉంది. గతంలో కూడ చెరువు తుము వద్ద గండి పడి నీరు వృధా పోవడంతో అప్పట్లో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఇరిగేషన్ , రెవెన్యూ అధికారులతో మరమ్మత్తులు చేయించారు. ప్రస్తుతం కొండాపూర్ చెరువులల్లో నీరు తగ్గి వరి పంటలు బీటలు వారి ఎండి పోతున్నా మండల అధికారులు కనీసం కన్నెత్తి చూడక పోవడం ఎంత వరకు న్యాయమని రైతులు మండి పడుతున్నారు. అన్నధాతకు కష్టాలు ఎదురవుతున్నా ఇంతకు మండలంలో రెవెన్యూ , ఇరిగేషన్ అధికారులు ఉన్నారా ? లేరా అని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు.వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి కోటపల్లి నీటిని కొండాపూర్ చెరువుల్లోకి వదులాలని రైతులు కోరుతున్నారు.కోటపల్లి ప్రధాన కాలువలకు గండ్లు పడి అధ్వానంగా మారడంతో నీరు వచ్చె ఆస్కారం లేదని వెంటనే ఇరిగేషన్ అధికారులు యంత్రాలతో గండ్లను మూసి నీరు వదులాలని కోరుతున్నారు.వరి పంటలు ఎండక ముందే నీరు వచ్చెల ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.సకాలంలో కోటపల్లి ప్రాజెక్టు నీరు అందకపోతే అటు వరి పంటలు సాగు చేసిన రైతులతో పాటు ఇటు కౌలు రైతులకు కూడ ఇబ్బందులు తప్పవని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

**10 వేలకు ఎకర కౌలు...**

రూ.10 వేలకు ఎకర పోలంను కౌలుకు వేసుకోని కొంత మంది రైతులు వరి పంటను సాగు చేశారు. ఎకరాకు సుమారు 30 వేల నుండి రూ.35 వేల వరకు ఖర్చు పెట్టారు.పంట చేతికి వచ్చె సమయంలో చెరువుల్లో నీరు ఎండి పోయి పంటలు వాడుతుంటే ఏమి చేయాలన్న రైతులు ఆలోచనలో పడ్డారు. తమకు ప్రభుత్వం ఆదుకోని వెంటనే కోటపల్లి ప్రాజెక్టు నీరు వదిలతే తప్ప , మరో మార్గం లేదని రైతులు అంటున్నారు.



బీటలు వారిన వరి పంటలను చూయిస్తున్న రైతు



కొండాపూర్ పెద్ద చెరువుల కింద రైతన్నలు సాగు చేసిన వరి పంటలు

## మనోహర్‌రెడ్డి సహకారంతో దశల వారిగ గ్రామాలు అభివృద్ది

● జనగాంలో రూ.5 లక్షల సీసీ రోడ్డు పనులు ప్రారంభం చేసిన కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి



పెద్దేముల్, మేజర్‌న్యూస్(మార్చి 15): తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహ ర్‌రెడ్డి సహకారంతో గ్రామాలు దశల వారిగ అభివృద్ది చెందుతుందని కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నారాయణరెడ్డి అన్నారు. శనివారం పెద్దేముల్ మండల జనగాం గ్రామంలో రూ.5 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో మంజురైన సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట ఇస్తే తప్పని మనషి మన ఎమ్మెల్యే బుయ్యని మనో హర్‌రెడ్డి అని గుర్తు చేశారు. త్వరలో జనగాం గ్రామానికి ఎమ్మోల్యే సహకారంతో మరిన్ని నిధులు మంజురు చేయడం జరుగుతుంద న్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హమి ప్రకారం గ్రామాలల్లో అభివృద్ది పనులు దశల వారిగ పనులు చేయడం జరుగుతుందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అవసరం ఉన్న గ్రామాలకు మెదటి ప్రాదాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే ప్రత్యేక చోరువతో గ్రామాలు, పల్లెలు రూపురేఖలు మారబోతున్నాయన్నారు. మాట ఇస్తే తప్పకుండా పని చేసే నాయకుడు మన ఎమ్మెల్యే అన్నారు. పెద్దేముల్ మండలానికి ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వార పెద్ద ఎత్తున నిధులు మంజురయ్యాయని తెలియచేశారు. జిల్లాలోని వెనుక బడిన తాండూరు ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పల్లెల్లో ఉన్న సమస్యలను ఒక దాని వెంబడి ఒకటి తీర్చటం జరుగుతుందన్నారు. ప్రతి పల్లెను అభివృద్ది చేయాలన్న ఉద్దెశంతో ప్రతి గ్రామంలో లక్షల రుపాయలతో సీసీ రోడ్లు పనులు ప్రారంభం అయ్యాయని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయ కుడు మైపాల్‌రెడ్డి, తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి, తాండూరు క్రిష్టియన్ నాయకుడు కిరణ్, మాజీ సర్పంచ్ విజయ కుమార్, పెద్దేముల్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు డీవై. చిన్న నర్సిములు, మాజీ ఉప సర్పంచ్ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు చెక్కల అంతప్ప, ముకుంద రెడ్డి, రామ్‌రెడ్డితో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## జగదీశ్వర్‌రెడ్డిని అసెంబ్లీ నుండి శాశ్వతంగా సస్పెండ్ చేయాలి

● కాంగ్రెస్ నాయకులు గూడెము రాములుయాదవ్.



మర్పల్లి మేజర్‌న్యూస్ (మార్చి15)స్పీకర్ జి.ప్రసాద్‌కుమార్, మృదుబావి, సౌమ్యుడుఎవ్వరి మనస్సును నొప్పియక తానొవ్వక ఉండే అలాంటి రాష్ట్రంలోనే అత్యంత హోదాలో ఉన్న స్పీకర్ జ.ప్రసాద్‌కుమార్ మనస్సును గాయపర్చే విదంగా మాట్లాడిన జగదీశ్వర్‌రెడ్డిని అసెంబ్లీ నుండి శాశ్వతంగా ససెండ్ చేయాలనీ కాంగ్రెస సీనియర్ నాయకులు,స్పీకర్‌కు అత్యంతస్నేతుడు గూడెపు రాములు యాదవ్ ఓ ప్రటనలో పేర్కోన్నాడు.స్పకర్ అంటే రాష్ట్ర అసెంబ్లీలోనే అత్యంత మోదా కలిగిన పదవి అని జగదీశ్వర్‌రెడ్డికితెలియక పోవడం వచారకరమని ఆయన పేర్కోన్నాడు గత10 సంవత్సరాలుగా మంత్రీ పదవిని పొంది స్పీకర్‌కు ఇచ్చె మర్యాదలు తెలియకపోవడం విచారకరమనీ ఆయనఅన్నారు.దానికి ఇతర నయాకులు వంతన పాడడం విడ్డూరమనీ ఆయన పేర్కోన్నారు అగౌరవంగా మాట్లాడడం మేము కూడ సభ్యులమే మాలాగా నువ్వు కూడ సభ్యుడవేననీ అనడం ఎంత వరకు న్యామనీ ఆయన అన్నారు.కనీసం ఎవ్వరిని ఎలా సంబోదించాలో తెలియనీ నాయకులను బిఆర్‌యస్ వెంటేసుకు రావడం సగ్గుచేటనీ తప్పుగా వ్యవరించే ఎవ్వరినైనా శిక్షించాలనీ జగదీశ్వర్‌రెడ్డికి అసెంబ్లీ నుండి శాశ్వతంగా సస్పెండ్ చేయాలనీ ఈ లాంటి క్రమ శిక్షన లేని వారికి ఎన్నికలలో నిలడకుండా శిక్షించాలనీ అప్పుడే మరోకరికి బుద్దివస్తుం దనీ రాములుయాదవ్ పేర్కోన్నాడు.

## వినియోగదారుల హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించాలి

● జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 15)ః వినియోగదారుల హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. శనివారం ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల హక్కులు, స్థిరమైన జీవన విధానానికి న్యాయమైన పరివర్తన/మార్పు అనే అంశంపై వివిధ శాఖల అధికారులు, వినియోగదారులతో కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ... ప్రజలకు వినియోగదారుల హక్కుల చట్టాలపై అవగాహన కల్పిస్తూ, మోసాలకు గురికాకుండా చైతన్యపరచవల సిన అవసరం ఉందన్నారు. వినియోగదారులు మోసాలకు గురి అయినట్లయితే ఎక్కడ ఫిర్యాదు చేయాలనే విషయం కూడా స్పష్టంగా తెలియజేయవలసిన అవసరం అధికారులపై ఉందని ఆయన అన్నారు. తూనికలు, కొలతల విభాగం అధికారులు విధిగా దుకాణాలను తనిఖీ చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డిసిఎస్ఓ మోహన్ బాబు, డిఎల్ఎంఓ రియాజ్, కలెక్టరేట్ ఏఓ ఫరీనా ఖాతున్ తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు



కొడంగల్, మార్చి 15 (మేజర్ న్యూస్): ఉన్నతమైన పదవీలో ఉన్న దళిత వర్గానికి చెందిన తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పట్ల అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యుడు కే.దస్తప్ప శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. స్పీకర్‌ను నీవు అని అహంకారంతో అవమానించిన ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరారు.

# అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు అందుతాయి

▶▶ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ▶▶ ఆరుట్లలో ఇంటింటికి వెళ్లి నూతన రేషన్ కార్డుల పంపిణీ చేసిన కెవీఆర్



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 15) : అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకం అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో శనివారం లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేవారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండలంలో 755 మందికి నూతన రేషన్ కార్డులు మంజూరైనట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి త్వరలోనే రేషన్ కార్డులు మంజూరవుతాయని, ఎవరూ ఆందోళన చెందవద్దని అన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఏ ఒక్క పేదవానికి రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడి కడుపు నింపడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచ్ యాదయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహ, బుట్టి కృష్ణ, బుగ్గరాములు, మార లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అద్యక్ష, కార్యదర్శులు రావుల భాషయ్య, దాసరమోని రమేష్, నాయకులు గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, అంతటి రాజు గౌడ్, కుమార్, భాస్కర్, శ్రీనివాస్, ఎండీ అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయండి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి15): ఐసిడిఎస్‌ను నిర్వర్యం చేసే పిఎం శ్రీ పథకాన్ని, మొబైల్ అంగన్వాడీ సెంటర్సు వెంటనే రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ఆపాలని, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్, మినీ టీచర్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, వీటి కోసం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తగిన కేటాయింపులు పెంచాలని కోరుతూ ,తెలంగాణ అంగన్వాడీ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 17,18 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ల ముందు జరిగే 48 గంటల ధర్నాను, వంటవార్పును విజయవంతం చేయాలనే పిలుపులో భాగంగా



మహేశ్వరం ప్రాజెక్ట్ సీడీపీఓ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రాన్నిఅందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బాలరాజ్, శేఖర్, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేప పార్టీ ఆవిర్భావ వేడుకలు

## –కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న పార్టీ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 15): జనసేన పార్టీ నిరంతరం పేద ప్రజలకు అండగా ఉంటుందని ఆ పార్టీ నాయకులు ధర్మారెడ్డి అన్నారు. జనసేన పార్టీ 11 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ నాయకత్వంలో రానున్న రోజుల్లో పార్టీ మరింత పుంజుకోనుందని అన్నారు. పేద ప్రజలకు అండగా నిలుస్తూ వారి సమస్యలను తన సొంత సమస్యగా భావించి పోరాడుతున్న పవన్ కల్యాణ్‌కు ప్రజల్లో ఆదరణ రోజురోజుకు పెరిగిపోతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీని విస్తరించినట్లు తెలిపారు. అణగారిన ప్రజలకు అండగా నిలిచేపార్టీ జనసేన అని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సురేష్, వెంకటేష్, వినోద్, రాజశేఖర్, మనీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి లక్షణాలు గుర్తించాలి

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 15)ః కుష్టి వ్యాధి వ్యాప్తి చెందకుండా వ్యాధి లక్షణాలు ఉన్న వారి ప్రొఫైల్ తయారు చేసి వ్యాధిని గుర్తించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటేశ్వర్‌రావు అన్నారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శనివారం ఎల్‌సీడీఎస్–25 కార్యక్రమంపై జిల్లా స్థాయి అధికారులు, వైద్యాధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈనెల 17వ తేది నుంచి 30వ తేది వరకు ప్రతి రోజు ఆశ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి అందరి ప్రొఫైల్ చేయాలన్నారు. కుష్టివ్యాధి లక్షణాలు ఉన్నట్లు తెలిస్తే వారికి దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తీసుకువచ్చి వైద్యపరీక్షలు చేసి వ్యాధిని గుర్తించాలని ఆదేశించారు. ప్రతి వైద్యాధికారి, సిబ్బంది అంఖితభావంతో పని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపవైధ్యాధికారి పాపారావు, జిల్లా పారామెడికల్ అధికారిణి సులోచన, వైద్యులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నేడు బీజేఎంసీలో ఏసీఎఫ్ ఆధ్వర్యంలో విస్తరణ సమావేశం

గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 15): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రజల సమస్యలపై మరింత దృష్టి సారించేందుకు చొరవతో పని చేయనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఏసీఎఫ్ కార్య నిర్వాహక కమిటీ విస్తరణ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు వెస్టెండ్ కాలనీ కమ్యూనిటీ హాల్లో నిర్వహిస్తామని తెలిపారు. కమిటీకి తమను తాము నామినేట్ చేసుకోవాలని, ఆసక్తి కలిగిన వారు పాల్గొనవచ్చని వివరించారు. ఈ మేరకు పలు వివరాలను తెలియజేయాలన్నారు. ప్రధానంగా పేర్లు, కాలనీ పేరు, కాలనీ అసోసియేషన్‌లో హోదా(ఏదైనా ఉంటే), ఏసీఎఫ్ బృందంలో చేరడానికి కారణం, వృత్తి ఏవైనా ఇతర సంబంధిత వివరాలను వెల్లడించాలన్నారు.

# హేపీ బర్త్ డే ఎమ్మెల్యే గారు

**- ఘనంగా ఎమ్మెల్యే శంకర్ జన్మదిన వేడుకలు- ఎమ్మెల్యే అందరివాడు**



జిల్లేడు– చౌదరి గూడెం. మేజర్ న్యూస్:(. మార్చి.15): జిల్లేడు– చౌదరి గూడెం కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు షాద్ నగర్ లో నీ ఎమ్మేలే కాంప్ అపిస్లో శని వారం నాడు ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకల లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు పాల్గొన్నారు. గుంజల్ పహాడ్ ఎక్స్ ఎం పి టి సి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని. కోరుకుంటూ శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమములో షాద్ నగర్ బి సి సెల్ తాలూకా అధ్యక్షుడు నైనోని పల్లి చెంద్రశేకార్. అన్వర్ పాషా. జిల్లేడు ఏల్లేశ్వర్. బెక్కం శేశిదర్. బెక్కమ్ గిరిధర్ గోపాల్. మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సిమరెడ్డు. బాలరాజు. రాజు పద్మారము నర్సింహులు. జిల్లేడు బాలయ్య మసుల సత్యయ్యా కసులబాడ్ పాపయ్య. ధీమా రాజేష్. ఇంద్రా నగర్ శేకర్ . తదితరులు పాల్గొన్నారు.

# బైక్ దొంగ అరెస్ట్ – రిమాండ్‌కు తరలింపు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (మార్చ్ 15): ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విటాయిపల్లి గ్రామానికి చెందిన సభావత్ వాల్య బైక్ చోరీకి పాల్పడిన నిందితుడు హైదరాబాద్ సరూర్నగర్ కు చెందిన హాజీ ని శనివారం అరెస్టు చేసినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్ నెలలో బాధితుడు వాల్య తన బైక్ ను ఇంటి ముందు పార్కు చేయగా రాత్రి వేళలో బైక్ చోరీకి గురైనట్లు ఆయన చెప్పారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా నిందితుడు హాజీ ని అరెస్టు చేసి బైకును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. అరెస్టు చేసిన నిందితున్ని కోర్టులో హాజరు పరుచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు ఎస్సై చెప్పారు.

# పంటకు నీరులేక.. పశువులను మేపుతున్నారు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి15): వేసవి తాపానికి రైతులు విలవిల చేతికొచ్చిన పంటకు నీరు అందక పశువులను మేపుతున్నారని బీజేవైఎం మండల శాఖ అధ్యక్షులు శ్రావణ్ అన్నారు. శనివారం మహేశ్వరం మండల ఆకన్ పల్లి గ్రామంలో వరి పంటకు నీరు లేక రైతులు పశువునలు మేపుతున్నారు. ఈందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దాదాపు 70 శాతం రైతుల పరిస్థితి ఇదే రాష్ట్ర ప్రభుత్వం తమ స్వలభాల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టినటువంటి ఫసల్ బీమా యోజన పథకం అమలుచేసి ఉంటే రైతులకు ఊరటగా ఉండేది కానీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పథకాలను నీరుగారిస్తున్నారు కేంద్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తే రైతుల్లో మోదీ ప్రభుత్వానికిపేరు వస్తుందని చెప్పి తెలంగాణలో అమలు కావడం లేదు కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి రైతుల్ని ప్రతి ఎకరాకు దాదాపు 40 నుంచి 50 వేల వరకు పెట్టుబడి పెట్టి రైతు అప్పుల పాలవుతున్నాడు కావున ఈ ఒక పెట్టుబడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించి రైతులని ఆదుకోవాలని చెప్పి భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

# గ్రామీణ అభివృద్ధి భారత ఆర్థిక వ్యవస్థకు పట్టుకొమ్మలుః సుదర్శన్ రెడ్డి

### ఔషాపూర్ గ్రామ పంచాయితీని సందర్శించిన పీహెచ్డీ విద్యార్థుల బృందం





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 15)ః దేశవ్యాప్తంగా ఉత్తమ గ్రామ పంచాయితీల పనితీరు పై పరిశోధనలో భాగంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం – ఆర్బిఐ ఆధ్వర్యంలోని ప్రతిష్ఠాత్మక సెంటర్ ఫర్ సోషల్ డెవలప్మెంట్ కౌన్సిల్ (రాజేంద్రనగర్) లో విద్యనభ్యసిస్తున్న పీహెచ్డీ విద్యార్థుల బృందం శనివారం మేడ్చల్ నియోజక వర్గంలోని ఔషాపూర్ గ్రామాన్ని సందర్శించింది. గతంలో ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డి సర్పంచ్‌గా ఉన్న సమయంలో గ్రామం ఉత్తమ పంచాయితీగా గుర్తింపు పొందిన విషయాన్ని గుర్తుచేస్తూ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మేడ్చల్ మాజీ బీజేపీ అభ్యర్థి, మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి మరియు మాజీ సర్పంచ్ కావేరి మచ్చేందర్ రెడ్డి కలిసి పీహెచ్డీ విద్యార్థులతో గ్రామంలో పర్యటించారు.

**గ్రామ అభివృద్ధి సమీక్ష :**

విద్యార్థుల బృందం ప్రభుత్వ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రైతుల వ్యవసాయ విధానాలు తదితర అంశాలను సమీక్షించింది. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి, కావేరి మచ్చేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి భారత ఆర్థిక వ్యవస్థకు పట్టుకొమ్మలు. మౌలిక సదుపాయాల కల్పన, విద్యార్థుల నమోదు పెంపు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాం అని తెలిపారు. అలాగే, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండేందుకు మాజీ ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు కృషి చేస్తున్నారని వివరించారు.

**ప్రజలకు కృతజ్ఞతలు**

ఔషాపూర్ గ్రామ పంచాయితీ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పంచాయితీగా నిలిచేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ మాజీ ప్రజాప్రతినిధులు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఈ నెల 26న వాహనాల వేలం పాట

### ● జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 15)ః పోలీస్ స్టేషన్ల పరిధిలో వదిలివేయబడిన /గుర్తు తెలియని 148 వాహనాలను ఈ నెల 26న వేలం వేయటం జరుగుతుందని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి పేర్కొన్నారు.

ఈ వాహనాలను జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో భద్రపరచడం జరిగిందని పోలీస్ చట్టం 1861లోని సెక్షన్ 26 ప్రకారం వాహనాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు తెలిపారు. ఈ వాహనాలలో ఏదైనా వాహనంపై ఎవరికైనా అభ్యంతరం, యాజమాన్య హక్కులు లేదా ఆసక్తి ఉంటే, వారు జిల్లా ఎస్పీకి దరఖాస్తు చేసుకొని, ఈ ప్రకటన విడుదలైన తేదీ నుండి ఒక వారం లోపు వాహనాన్ని క్లెయిమ్ చేసుకోవచ్చు అని తెలిపారు. అలా చేయని పక్షంలో, ఈ వాహనాలను జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలోవేలం వేయడం జరుగుతుందన్నారు. మరింత సమాచారం కోసం వాహనాల వేలం కమిటీ ఛైర్మన్, జిల్లా అదనపు ఎస్పీ టి.వి. హనుమంత్ రావు సెల్ నంబర్ 8712670012 ద్వారా సంప్రదించవచ్చు అని తెలిపారు.

### ఘనంగా శివలింగం మహా గణపతి ఆంజనేయస్వామి

# ధ్వజస్తంభ నవగ్రహాలు పోచమ్మ బొడ్రాయి విగ్ర ప్రతిష్టాపన





దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 15)ః మండలంలోని సుంకరి నగర్‌లో ఘనంగా శివలింగం మహా గణపతి ఆంజనేయస్వామి ధ్వజస్తంభ నవగ్రహాలు పోచమ్మ బొడ్రాయి విగ్ర ప్రతిష్టాపనలు ఘనంగా నిర్వహించారు. మూడు రోజులు పూజలు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. వేద పండితులు మంత్రోచరణ మధ్య పూజలు నిర్వహించారు. అనంతరం శనివారం సాయంత్రం మహిళలు ఇంటి ఇంటికి బోనాలతో పెద్ద ఎత్తున్న ఊరేగింపుగా. అమ్మవారికి బొడ్రాయి వద్ద బోనాలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకట్రావు, బోడి వెంకట్ రెడ్డి, జంగం వీరన్న, మాజీ ఎంపిటిసి మంజుల దస్తప్ప, మాజీ ఎంపిపి గౌడంపల్లి విజయ్ కుమార్, మాజీ ఎంపిపి పటేల్ విజయ్ కుమార్, మాజీ జడ్పీటీసీ పకిరప్ప, మాజీ సర్పంచ్ శరణయ్య, ఏ మల్లేష్ మాజీ సర్పంచ్ కిష్టమ్మా, బాల్ రాజ్, గురువు బస్వరాజ్, అల్లపురం రమేష్ ,సుంకరి శివకుమార్, దాసరి రాజప్ప ,కోస్గి రామకృష్ణ, కోలుమల శ్యామప్ప, లింగప్ప, మాజీ వార్డ్ మెంబర్స్ సుంకరి పెంటప్ప, సుంకరి పకిరప్ప, సుంకరి శ్రీనివాస్, మల్లేష్, సిద్దప్ప, చెల్లాపూర్, సుంకరి నగర్ గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### బ్రాహ్మాన్ పల్లి పాఠశాలలో

# పేరెంట్స్ టీచర్స్ సమావేశం



దోమ మేజర్‌న్యూస్ (మార్చి 15)ః దోమ మండలపరిధిలోని బ్రహ్మాన్ పల్లి గ్రామంలో విద్యార్థుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఇంగ్లీషులో నేచర్స్, టైమింగ్, చెట్లు, నదుల గురించి చాలా చక్కగా వివరించారు. తమ పిల్లలు ఇంగ్లీషులో వివరించడం చూసి ఉపాధ్యాయులకు తల్లి తండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి,ఉపాధ్యా యులు రఘువీర్, రేణుక గ్రామ అధ్యక్షులు బోయ రవి, వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి రఘురాం, వెంకటయ్య, హనుమయ్య, నర్సింలు,చేగురి శీను,మై బిల్లి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విజయరామారావ్ అతని అనుచరులపై కేసునమోదు చేయాలి.

## మర్పల్లియువజన అధ్యక్షుడు లడ్డుపటేల్.



యస్.ఐకి ఫిర్యాదు చేస్తున్న యువజన నయకులు

మర్పల్లి మేజర్‌న్యూస్ (మార్చి15) గౌరవ ముఖ్య మంత్రీ చిత్ర పటానికి రాష్ట్ర బిఆర్‌యస్ ఉపాధ్యక్షులు విజయరామారావు, మంచు,కే యాదగిరి రవి కిరన్, మురలి అనీల్ మరికొందరు విజయరామా రావు వారి అను చరులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలనీ మరపల్లి మండల యువజన పార్టీ అధ్యక్షుడు లడ్డుపటేల్ ఖయ్యుంలు డిమాండ్ చేశారు.హైదరాబాద్ ఉస్మానీయ యూనివర్సిటీలో మార్చి 12న విజయరామారావు అతనిఅనుచరులైనా మరికొందరు గౌరవ ముఖ్యమంత్రీ రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ర్యాబీస్‌వ్యాధిటీకాయ వేయడం పై వారు స్పందించి ఓ ముఖ్యమంత్రీ హోదాలో ఉన్న సి.ఎంను పిచ్చికుక్కలా వ్యవరిస్తూన్నాడనీ ర్యాబీస్ వ్యాధి టీకావేయడం విఛారకరమనీ వారు పేర్కోన్నారు. అలాంటి వారి పై చట్టరీత్య చర్య తీసుకోవాలంటూ మర్పల్లి మండల యువజన అధక్షుడు లడ్డుపటేల్, ఖయ్యుం,మనోజ్‌కుమార్,లు శనివారం మర్పల్లి యస్.ఐ సురేశ్‌కు శిర్యాదు చేశారు. రాబీస్ వ్యాధి టీకా చిత్ర పటానికి వయడం పై వికారాబాద్ యువజన అధ్యక్షుడు నిశిల్‌రెడ్డి గారి ఆదేశాలతో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

# నేడు పెద్దేముల్‌కు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి రాక...

### ● రూ.లక్ష 80 వేలతో ఆంగ్ల ఉపాద్యాయుడు ద్యావరి నరేందర్‌రెడ్డి దాత ● నిర్మించిన స్టేజిని ఎమ్మెల్యే చేతుల మీదుగ ప్రారంభంత్సవం




పెద్దేముల్ మండల బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్మించిన వేధిక (స్టేజి)

పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 15): పెద్దేముల్ బాలుర ఉన్నత పాఠశాల అంగ్ల ఉపాద్యాయుడు , పెద్దేముల్ గ్రామ నివాసి ద్యావరి నరేందర్‌రెడ్డి (టీచర్) తల్లి శ్రీమతి ద్యావరి నారాయణమ్మ తండ్రి ద్యావరి చిన్న రాంరెడ్డి గార్ల జ్ఞాపకార్థం పేర పెద్దేముల్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో రూ.లక్ష 80వేల సోంత నిధులతో పాఠశాల ఆవరణలో వేధిక (స్టేజి) నిర్మించిన వేధికను అదివారం ఉదయం 9గంటలకు తాండురు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి శనివారం తెలియచేశారు. అట్టి కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పాఠశాల ఆవరణల్లో ఉపాద్యాయుడు ద్యావరి నరేందర్‌రెడ్డి సోంత నిధులతో నిర్మించడంతో ఆయనను పలువురు ఉపాద్యాయులు, గ్రామ ప్రజలు, యువకులు అభినందించారు. తన పుట్టిన ఊరుల్లో పాఠశాల విద్యార్థుల కార్యక్రమాలకు స్టేజి నిర్మించడం మరువరాని విషయ మన్నారు.

### డిజిటల్ బోధనను ప్రారంభించిన

# ఎంఈఓ వెంకట్, ఎంఆర్ఓ పురుషోత్తం



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 15)ః

దోమ మండల పరిధిలో ని గుముడాల్‌లో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల డిజిటల్ బోధనను ప్రారంభించిన దోమ ఎంఈఓ ఈ. వెంకట్, ఎంఆర్ఓ పురుషోత్తం. ఉన్నత పాఠశాల గుండాల్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డిజిటల్ తరగతుల బోధన దోమ విద్యాధికారి వెంకట్ ప్రాథమికపాఠశాల విద్యార్థుల కోసం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని విద్యలో వెనుకబడిన విద్యార్థులు స్థాయి పెంచడానికి ఎంతో దోహదపడుతుందని, ఈ విద్యా బోధన పిల్లలు ఎంతో ఆహ్లాదకరంగా నేర్చుకోవడానికి ఉపయోగపడుతుందని, విద్యార్థుల తల్లిదండ్రులు రోజు బడికి విద్యార్థులను వచ్చే విధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాదాపూర్ కంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అమర్నాథ్, గుండాల్ ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి, దోమ ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, సీఆర్ పీ రఘు సింగ్ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆశా వర్కర్ల బకాయిలు తక్షణం చెల్లించాలి

● సి.ఐ.టి.యూ, ఆశా వర్కర్ల యూనియన్ నాయకుల డిమాండ్ ● లేనిపక్షంలో ఆందోళన తప్పదని హెచ్చరిక

● మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఉమా గౌరీకి వినతిపత్రం సమర్పణ



డిఎం అండ్ ఎచ్ఓ డా. ఉమా గౌరీకి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 15)ః మేడ్చల్ జిల్లాలో ఆశా వర్కర్లకు రావాల్సిన లెఫ్ట్ అవుట్ చైల్డ్ డెత్ సర్టిఫికేషన్, హోమ్ బేస్డ్ న్యూబోర్న్ కేర్, హోమ్ బేస్డ్ యంగ్ చైల్డ్ కేర్, హోమ్ ఎల్డర్లీ కేర్ ట్రైనింగ్, అడల్ట్ బీసీజీ సర్వే తదితర ప్రోగ్రామ్‌ల అమలుకు చేసిన సర్వేలకు సంబంధించిన బకాయిలను ఇప్పటికీ చెల్లించలేదని సి.ఐ.టి.యూ జిల్లా కోశాధికారి కె. ఉన్నికృష్ణన్ తెలిపారు.శనివారం ఆయన మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఉమా గౌరీని కలిసి ఈ విషయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈ నెల 17 నుండి 30 వరకు కొత్త సర్వే నిర్వహించాలని అధికారులు ఆదేశించారని, అయితే ఇప్పటి వరకు నిర్వహించిన నాలుగు విడతల ఎల్సీడీసీ సర్వే బకాయిలు చెల్లించకుండానే మరో సర్వేకు ఆదేశించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఆశా వర్కర్లపై అధికారుల వేధింపులు – ఆన్‌లైన్ పని ఒత్తిడి**

మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలో ఆశా వర్కర్లపై అధికారుల వేధింపులు తీవ్రమయ్యాయని, ఆన్‌లైన్ పని భారం పెంచి తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నారని ఉన్నికృష్ణన్ విమర్శించారు. అదనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాల్లో డ్యూటీలు అప్పగించడంతోపాటు, ఆరోగ్య భాగ్య లబ్ధిదారుల కార్డులు, కమ్యూనిటీ బేస్డ్ అసెస్‌మెంట్ చెక్లిస్ట్, నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ స్క్రీనింగ్, ఈ–సంజీవని టెలీ మెడిసిన్, ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్‌ఫామ్, మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్ కిట్ వంటి అదనపు పనులు అప్పగించడంతో వర్కర్లు మరింత ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు.పని భారం ఎక్కువైందని అధికారులు దృష్టికి తీసుకెళ్తే, పని చేయకపోతే ఉద్యోగం నుంచి తొలగిస్తామని బెదిరిస్తున్నారని ఆశా వర్కర్లు ఆరోపిస్తున్నారు. “మీరు పని మానుకుంటే, ఉద్యోగం కోసం ఎదురుచూసే వాళ్లు ఎంతోమంది ఉన్నారు” అంటూ అధికారులు అనడం అన్యాయమని ఆశాలు మండిపడ్డారు.

**వేతనాల కోసం పోరాటం – అవసరమైతే పని బంద్**

సర్కారు జాతీయ ఆరోగ్య ప్రోగ్రామ్‌లను అభివృద్ధి చేసినా, తగిన బడ్జెట్ కేటాయించకపోవడం దుర్మార్గమని సి.ఐ.టి.యూ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆశా వర్కర్లకు తగిన వేతనాలు లేకపోవడం, వారి కృషికి గౌరవం లేకుండా వేధింపులు పెరిగిపోతున్నాయని ఆరోపించారు.ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో జిల్లా ఆశా వర్కర్లు పని బంద్ చేసి ఉద్యమానికి సిద్ధమవుతారని సి.ఐ.టి.యూ హెచ్చరించింది. ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయిలను చెల్లించాలని, పని భారం తగ్గించాలని కె. ఉన్నికృష్ణన్ డిమాండ్ చేశారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అర్థనగ్న ప్రదర్శన



ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అర్థనగ్న ప్రదర్శన చేస్తున్న నాయకులు

మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి15): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కేంద్రంలో శనివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నాలుగో రోజు అర్ధ నగ్న ప్రదర్శన, రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఎస్సీ వర్గీకరణ అమలు చేశాకే ఉద్యోగం నియామకాలు చేపట్టాలని మాదిగలకు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని, ఎస్సీలో ఏబిసి గ్రూపులు కాకుండా ఏబిసిడిలుగా వర్గీకరించి మాదిగ ఉప కులాలకు సమన్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామని లేకపోతే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతి గ్రామంలో మాదిగ మాదిగ ఉపకులాల అగ్రహానికి గురికాక తప్పదని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. ప్రస్తుత మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు కేటాయించాలని,ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తన నిర్ణయాన్ని మార్చుకోకపోతే మాదిగ కులాల అగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు రావుగల బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్ట గల ప్రశాంత్ మాదిగ, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు మండల ఇంచార్జ్ బక్కని రవి మాదిగ, మహేశ్వరం మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ, మహేశ్వరం ఎంఎస్పి మండల అధ్యక్షులు ఎర్ర కృష్ణ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి నర్మ్కాడ అర్జున్ మాదిగ, తిరుమల కృష్ణ మాదిగ,ఎర్ర శేఖర్ మాదిగ, జోగు శ్రీను మాదిగ, యాచారం దశరథ మాదిగ, మంగళపల్లి సుమన్ మాదిగ,ఆలేటి భాస్కర్ మాదిగ, గూడెపు శీను మాదిగ, ఎర్ర రాజు మాదిగ, ఏనుగుల రాములు మాదిగ, ఎర్ర శేఖర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే మా ధ్యేయం...



మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 15)ః ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే మా ద్యేయం అని సీతారాం దూళిపాళ అన్నారు. మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ ప్రజల సమస్యలపై ఏర్పాటుచేసిన గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమంలో భాగంగా మైహోమ్ అవతార్ మరియు హాల్ మార్క్ విసినియా అపార్ట్‌మెంట్ పరిసర ప్రాంతాల్లో పర్యటించి ఆ ప్రాంత ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్ద వాహనాలు తిరిగి రహదారి మొత్తం గుంతల మయం అయిందని ఇక్కడ ప్రతి రోజు 30 స్కూల్ బస్సులు మరియు ఇతర వాహనాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని కాబట్టి మున్సిపల్ వారు తక్షణమే రోడ్డు మరమ్మత్తులు నిర్వహించి ప్రజల ప్రాణాలను కాపాడలని అన్నారు. అంతే కాకుండా ఒకప్పుడు శుద్ధమైన నీరు మరియు చెపల కేంద్రంగా ఉన్న ముష్కిన్ చెరువు కలుషితం అయి దుర్గంధం అయిందని హైడ్రా వారు దీనిపై చర్యలు తీసుకొని మంచినీటి చెరువుగా మార్చాలని కొరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంబగళ్ల ధన్‌రాజ్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, ముత్తంగి లక్ష్మయ్య, ఉపేంద్రనాద్‌రెడ్డి, కిరణ్ యాలల, సుమనళిని, మహేందర్, బొడ్డు శ్రీధర్, కందాడ ప్రవీణ్‌కుమార్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తబ్రాహ్మణపల్లి గ్రామాభివృద్ధికి

# ఎమ్మెల్యే కసిరెడ్డి భరోసా....

● అభివృద్ధి పనులకు నిధులు మంజూరుచేయాలని మండల మాజీ కోఆప్షన్ సభ్యులు జోజిరెడ్డి వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న మాజీ కోఆప్షన్ సభ్యులు జోజిరెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 15):మాడ్గుల మండలం కొత్త బ్రాహ్మణపల్లి గ్రామాభివృద్ధి కి సంపూర్ణ సహకారం అందిస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి భరోసాని చ్చినట్లు మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి తెలిపారు. ఈ మేరకు గ్రామం లో నూతనంగా సిసిరోడ్లు, అండర్ డ్రైనేజీ నిర్మాణాలకు నిధులు మంజూరుచేయాలని గ్రామ నాయకులు బొమ్మ నాగయ్యతో కలిసి శనివారం హైద్రాబాద్‌లో ఎమ్మెల్యే కసిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో సిసిరోడ్లు, అంతర్గతమురుగుకాల్వల నిర్మాణంతో పాటు గ్రామ రైతుల ఇబ్బందులు తీర్చేందుకు నూతనంగా మూడు ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరుచేయాలని, అన్నెబోయిన్‌పల్లి కొత్త బ్రాహ్మణపల్లి గ్రామాల మధ్య మట్టిరోడ్డు మంజూరుచేయా లని ఎమ్మెల్యేను కోరగా ఆయన సానుకూలంగా స్పందించి సంబంధితశాఖల అధికారులతో ప్రతిపాధనలు తెప్పించి నిధులు కేటాయించడం జరుగుతుందని హామి ఇచ్చారని జోజిరెడ్డితెలిపారు.

## బహుజన బాంధవుడు మాన్యవర్ కాన్షీరామ్



కొడంగల్, మార్చి 15 (మేజర్‌న్యూస్): బహుజనులకు రాజ్యాధికారాన్ని దగ్గర చేసిన మాన్యవర్ కాన్షీరామ్ బహుజన బాంధవుడని బీఎస్‌పీ నియోజకవర్గ ఇంచార్జ్ ఇస్వప్ప, అంబేడ్కర్ ప్రజా సంఘాల నియోజకవర్గ నాయకుడు రమేశ్‌బాబు అన్నారు. శనివారం కాన్షీరాం 91వ జయంతి సందర్భంగా స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాధికారమే మాస్టర్ కీ అన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ మాటలను ఆదర్శంగా తీసుకొని 1984లో బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించారని కొనియాడారు. బహుజన సమాజాన్ని రాజ్యాధికారం వైపు నడిపించేందుకు డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ చెప్పిన విధంగా బోధించు, సమీకరించు, పోరాడు సిద్ధాంతానికి అనుగుణంగా ప్రజలను బహుజన ఉద్యమం వైపు మరల్చిన గొప్ప మహనీయుడు కాన్షీరామ్ అని గుర్తు చేశారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు సార్లు మాయవతిని ముఖ్యమంత్రిని చేసిన ఘనత కాన్షీరామ్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం నాయకులు జీ.జగన్‌మోహన్, జీ.సాయిలు, వెంకట్, సంగప్ప, బి.సాయికుమార్, నరేశ్, అంజి, కిష్టప్ప, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## హకీంపేట రైతులకు నష్టపరిహార చెక్కులను అందజేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



బాదితులకు చెక్కులను అందజేస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 15)ః కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం, హకీంపేటకు సంబంధించిన రైతులకు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో కలిసి నష్ట పరిహార చెక్కులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అందజేశారు. దుద్యాల మండలం, హకీంపేటలో సర్వే నెంబర్ 252లో 31 మంది రైతులు 55.35 ఎకరాల భూమిని బహుళార్ధ సాధక పారిశ్రామిక పార్క్ కు తమ భూములను కేటాయించేందుకు సమ్మతి తెలుపనైనది. పారిశ్రామిక పార్కు కు భూములను కేటాయించిన రైతులకు నష్టపరిహారం కింద చెక్కులను అందజేశారు.

## పాంబండ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల గోడ పత్రిక విడుదల

● ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి




కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 15): కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 19 నుండి 30 వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాల గోడ పత్రికను శనివారం పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని ఎమ్మెల్యేని ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు పాండు శర్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సిద్దార్థ జూనియర్ కళాశాల హాస్టల్‌లో విద్యార్థుల అస్వస్థత..!




వికారాబాద్, మేజ్‌న్యూస్ (మార్చి 15): వికారాబాద్ పట్టణంలోని సిద్దార్థ జూనియర్ కళాశాల హాస్టల్‌లో కొందరు విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు తెలుస్తుంది. గత రెండు రోజుల నుండి విద్యార్థులు అస్వస్థతకు గురి కావడంతో వారి తల్లిదండ్రులు కళాశాలకు చేరుకొని విద్యార్థులను చికిత్స నిమిత్తం ఆసుపత్రులకు తరలిస్తున్నారు. హాస్టల్‌లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించక పోవడంతోనే కొందరి విద్యార్థులకు ఫుడ్ ఫాయిజన్ అయినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. హాస్టల్ ఫీజ్ వేలకు వేలు తీసుకుంటున్న కళాశాల యాజమాన్యం నాణ్యమైన ఆహారం అందించకపోవడం బాధకరమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. పరీక్షలు కొనసాగుతున్న వేళ విద్యార్థులు అనారోగ్యాలకు గురైతే పరీక్షలు ఎలా రాస్తారని ప్రశ్నిస్తున్నారు. కళాశాల యాజమాన్యానికి ఫీజులపై ఉన్నంత శ్రద్ధ విద్యార్థుల ఆరోగ్యంపై కూడా ఉంటే బాగుంటుందని మండిపడుతున్నారు. అయితే ఈ విషయాన్ని కళాశాల యాజమాన్యాన్ని వివరణ కోరగా 4,5 మంది విద్యార్థులు మత్రమే అనారోగ్యానికి గురైనారని తెలిపారు. తము విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం జరుగుతుందన్నారు. కొందరి ఆరోగ్య పరిస్థితి బాగలేక అస్వస్థతకు గురి కావడం జరిగిందని వివరణ ఇచ్చారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డిజిటల్ తరగతుల డిజిటల్ బోధనను ప్రారంభించిన ఎంఈఓ ఈ. వెంకట్, ఎంఆర్ఓ పురుషోత్తం





దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 15): దోమ మండల పరిధిలోని అయినా పూర్ లోప్రాథమిక పాఠశాలలో డిజిటల్ బోధనను ప్రారంభించిన దోమమండల విద్యాధికారి ఈ. వెంకట్, ఎంఆర్ఓ పురుషోత్తం ప్రాథమిక పాఠశాల అయినా పూర్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏ ఐ )డిజిటల్ తరగతుల బోధన దోమ విద్యాధికారి వెంకట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని విద్యలో వెనుకబడిన విద్యార్థులు స్థాయి పెంచడానికి ఎంతో దోహదపడుతుందని, ఈ విద్యా బోధన పిల్లలు ఎంతో ఆహ్లాదకరంగా నేర్చుకోవడానికి ఉపయోగపడుతుందని, విద్యార్థుల తల్లిదండ్రులు రోజు బడికి విద్యార్థులను వచ్చే విధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేగ్య ఉపాధ్యాయులు శ్రీనివాస్, రవికుమార్, సూర్య,ముజీబ్, మల్లేష్, సీనియర్ ఉపాధ్యాయులు రామకృష్ణ, వెంకటేష్, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో నియోజకవర్గ అభివృద్ధి



సీసీ రోడ్డుకు భూమి పూజ చేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, నాయకులు

బొంరాస్‌పేట్, మార్చి 15 (మేజర్‌న్యూస్): సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి అన్నారు. శనివారం బొంరాస్‌పేట్ మండలంలోని లింగన్‌పల్లి గ్రామంలో సీఆర్ఆర్ నిధులు రూ.10 లక్షలతో సీసీ రోడ్డుకు కాంగ్రెస్ నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గంలోని గ్రామాలు, తండాలను అన్నీ విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు మంజూర్ చేస్తుందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం విడతల వారీగా అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, నాయకులు రాంచంద్రారెడ్డి, కాశప్ప, మల్లేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# తమ స్థలాన్ని కబ్జాకు యత్నిస్తున్న యాదవ సంఘం సభ్యులపై చర్యలు తీసుకోవాలి

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(మార్చి, 15): తమకు వారసత్వంగా వచ్చిన ఇంటి స్థలాన్ని ఘట్‌కేసర్ యాదవ సంఘం ట్రస్టు సభ్యులు అక్రమణకు పాల్పడుతున్నారని సంఘం పరంధామయ్య వారసులు ఆరోపించారు. ఘట్‌కేసర్‌లో శనివారం పరాంధామయ్య వారసులు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సంఘం బి. రాజుకు చెందిన ఇంటి స్థలాన్ని ఆయన కుమారుడు గతంలో ఘట్‌కేసర్ యాదవ సంఘం ట్రస్టులకు విరాళం ఇవ్వగా ఆ స్థలంలో యాదవ సంఘం భవనం నిర్మించారని, ప్రక్కనే గల జి.ఎస్.రాజు సోదరుడైన పరాంధామయ్య ఇంటి స్థలాన్ని యాదవ సంఘం ట్రస్టు సభ్యులు ఆక్రమణకు యాత్నిస్తున్నారని, ఇటీవల షెడ్డు నిర్మాణం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ తాత పరంధామయ్య స్థలాన్ని ఏవరికి ఇచ్చేది లేదని ఏవరైనా ఆక్రమణకు పాల్పడితే ఊరుకునేది లేదన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించిన తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.





# అంత్యక్రియలకు ఆదుకుంటున్న నాయకులు

## పదలకు చేయూత.సర్పంచ్ ఇందిరఅశోక్.

మర్పల్లిమేజర్‌న్యూస్ (మార్చి15)మర్పల్లి మండలంలోని ఏగ్రామంలో పేదలు మరణించినా బిఆర్‌యస్ కార్యకర్తలకు పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి అంత్యక్రియలకు 5000వేలు ఆర్తికసహాయం చేయడం పేదలకు ఎంతో చేయూతగా మారుతుందనీ పటూర్‌గ్రామ సర్పంచ్ ఇందిరఅశోక్‌లు పేర్కోన్నారు.మండలంలోని పట్లూర్ గ్రామానికి చెందిన మోముల ఆనందం ఇటీవల పట్లూర్ నుండి బుదేరాకు వెళ్ళుతుండగా మార్గ మధ్యలో ప్రమాదం జరుగడంతో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందడంతో ఈ విషయం తెలుసుకున్న మర్పల్లి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి ఆయన అంత్యక్రియల నిమిత్తం 5000 రూపాయలు పంపడంతో వారి కుటుంబాన్ని పరమార్శించి నగదు అందించడం జరిగిందనీ పట్లూర్ గ్రామమాజీ సర్పంచ్ ఇందిర అశోక్‌లు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల మైనార్టీ సెల్‌నాయకులు షఫీ,రవి,బాలేషగజ్జెల శంకర్,తదితరులు పాల్గోన్నారు.

# ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి

- టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి





శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 15): పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ మరియు మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. శనివారం శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ కంతం కృష్ణారెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలతో మమేకం కావడం ద్వారా సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవచ్చని, పదవి ఉన్నా లేకున్నా ప్రజల సేవలో ఎప్పుడూ ముందుండాలి అని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటే పదవులు తమంతటవే వస్తాయి అని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందుతో ఏకత్వ సందేశం

- టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మార్చి 15): మేడ్చల్ నియోజక వర్గం పోచారం మున్సిపాలిటీ మైనారిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు పాటించే ఉపవాసాలు భక్తి, క్రమశిక్షణ, మానవతకు ప్రతీక అని, ఇఫ్తార్ విందు మతసామరస్యానికి నిదర్శనం అని పేర్కొన్నారు. అన్ని మతాలకు సమాన గౌరవం ఇవ్వడం ద్వారా సమాజంలో ఐక్యత పెరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, కాంగ్రెస్ నేతలు, మైనారిటీ సంఘాల ప్రతినిధులు పాల్గొని, పరస్పర సౌహార్దాన్ని పెంపొందించేలా ఈ విందు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని అభిప్రాయపడ్డారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది...

- అన్నం పరబ్రహ్మ స్వరూపం



యాలాల మేజర్ న్యూస్ (మార్చ్ 15): మండలం పరిధిలోని జుంటుపల్లి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం పవిత్ర పుణ్యక్షేత్రంలో స్వయంభుగా శ్రీసీతా సమేత రామచంద్రులవారి దివ్య క్షేత్రంలో ప్రతి శనివారం మాదిరిగానే పగిడిపల్లి గ్రామనికి చెందిన కోస్గి రాములు దంపతులు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్బంగా కోస్గి రాములు మాట్లాడుతూ... ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు,అనంతరం ఆలయ అర్చకులు వరదరాజ్ జోషి వేదమంత్రోచ్ఛారణలతో అభిషేకం నిర్వహించి మరేన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని మనసారా ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ చేర్మేన్ హన్మంత్ రావు, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి,కోస్గి వెంకటేష్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఓ వినియోగదారుడా మేలుకో..!

# వినియోగదారుడి హక్కు... అడిగితేనే దక్కు!

- సుస్థిర జీవన శైలులకు న్యాయమైన మార్పు
- ఆన్లైన్ విక్రయాలతోనే మరిన్ని చిక్కులు
- వినియోగదారుల హక్కులేంటి..? లి
- చట్టాలు ఏం చెబుతున్నాయి...?
- ఇంతకీ వినియోగదారుల హక్కులేంటి..?
- వినియోగదారుల సాధికారత..
- ఎంతవరకు అవగాహన..?
- హక్కుల ఉల్లంఘన జరిగితే ? :
- 90 రోజుల్లో పరిష్కారం
- సుస్థిర జీవన శైలులకు న్యాయమైన మార్పు





తమ అవసరాలను బట్టి ప్రతి ఒక్కరూ మార్కెట్లో సంబంధం కలిగి ఉంటారు. కష్టపడి పనిచేసి చాలీ చాలని జీతంతో ఇంట్లోకి కావల్సిన వస్తువులను కొంటారు. కానీ ప్రస్తుత సమాజంలో ప్రతిదీ కల్తీ, నాసిరకం వస్తువులు, తూకంలో మోసాలు, నకిలీ సరకుల అమ్మకాలు, ప్రకటనల హోరుతో మోసగించడం. వీటికి తోడు ఆన్లైన్ మోసాలు.. ఇలా లాభార్జనే లక్ష్యంగా మహానగరంలో వ్యాపార లావాదేవీలు జరుగుతున్నాయి. వీటి నుంచి ఎలా రక్షణ పొందాలి? ఎలాంటి మోసాలకు ఆస్కారం లేని వస్తు, సేవలను పొందడం కొనుగోలుదారుల హక్కు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల హక్కులేమింటీ ? చట్టాలు ఏమి చెబుతున్నాయి..? అనే అంశాలపై కొనుగోలుదారుల మేలుకొలుపు కోసం నేటి దినపత్రిక సూర్య అందిస్తున్న ప్రత్యేక కథనం..!

**మేడ్చల్, మేజర్ న్యూస్ (మార్చి 15) :**
మార్కెట్ కు వెళ్తాం. సరిపడ సరకులు కొంటాం. డబ్బులు చెల్లిస్తాం. వచ్చేస్తాం. రసీదు సంగతి ఏమిటి ? చాలామంది ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తుంటారు. కొందరు దుకాణాదారులు. రసీదు రాయటం మొదలు పెట్టినా... సమయం వృథా అని హడావుడిగా వచ్చేస్తారు వినియోగదారులు. తరవాత
తెచ్చిన సరకుల్లో ఏదైనా నకిలీ అని తేలితే.. ఆ దుకాణాదారుని ప్రశ్నించినా ప్రయోజనం ఉండటం లేదు. కొన్ని సమయాల్లో దుకాణాదారులే రసీదులు ఇవ్వటం లేదు. ఈ విషయమై కొన్న, అమ్మిన వారి మధ్య గొడవలు జరిగిన సందర్భాలెన్నో. కొనే ప్రతి వస్తువులో లోపం లేకుండా సరైన ధర, తూకం, నాణ్యత, స్వచ్ఛత కలిగినవి పొందే హక్కు వినియోగదారులకు ఉంది. మోసాలు జరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆహక్కుల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. మోసపోయిన సందర్భాల్లో చేసే న్యాయపోరాటంలో అవగాహనే అస్త్రమవుతుంది.

**వినియోగదారుల హక్కులేంటి..? :**
దుకాణాదారు ఏదైనా నాసిరకం వస్తువు అమ్మిన సందర్భంలో...సరైన ఫోరంను ఆశ్రయించి న్యాయం పొందటం... వినియోగదారుల హక్కుల్లో మొదటిది. మోసపూరిత వ్యాపారం కారణంగా నష్టపోతే... పరిహారం కోరే హక్కు ఉంటుంది. ఇందుకు సంబంధించి సరైన అవగాహన పొందే హక్కు కూడా ఉంటుంది. వస్తువులు, సేవల నాణ్యత, సామర్థం, స్వచ్ఛత, ధర, ప్రమాణం.. వీటికి సంబంధించిన సమాచారం తెలుసు కోవచ్చు. ఆస్తి, ప్రాణనష్టం కలిగించే వస్తువులను మార్కెటింగ్ చేసే వారి నుంచి
తమను తాము రక్షించుకునే హక్కు కూడా
ఇందులో భాగమే.

**చట్టాలు ఏం చెబుతున్నాయి...?:**
వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం 1986లో ప్రవేశపెట్టారు. ఇది 1987 డిసెంబర్ నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. ఈ చట్టం చేసినప్పుడు సూపర్ మార్కెట్లు పెద్దగా లేవు. ఇ-కామర్స్, టెలీ మార్కెటింగ్, ఆన్లైన్ మార్కెటింగ్, మల్టీలెవెల్ మార్కెటింగ్, విపణుల డిజిటలీకరణ లేదు. రాష్ట్రాలు, దేశాల మధ్య ఇంత భారీ ఎత్తున వస్తుసేవల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇవేమీ లేవు. అందువల్ల వీటికి సంబంధించి సమస్యలు తలెత్తినప్పుడు ఏం చేయాలో చట్టం స్పష్టంగా నిర్దేశించలేకపోయింది. అందుకే.. 1986 నాటి వినియోగదారుల చట్టం స్థానంలో కొత్తది తేవడానికి భారత ప్రభుత్వం పార్లమెంటులో ఓ బిల్లు ప్రవేశపెట్టింది. దశాబ్దాల నాటి వినియోగదారుల రక్షణ చట్టం-1986 స్థానంలో 2020 జులై నుంచి కొత్త చట్టం విధివిధానాలు అమలులోకి వచ్చాయి.

**ఇంతకీ వినియోగదారుల హక్కులేంటి..?:**
అమ్మకపుదారు ఏదైనా నాసిరకం వస్తువును అమ్మిన సందర్భం %జశీఅంబఎవతీ ౧ాతీశీవ్ఱఅశీఅ%లో సరైన ఫోరమ్ను ఆశ్రయించి, న్యాయం పొందటం. మోసపూరిత వాణిజ్యం కారణంగా నష్టపోతే పరిహారం కోరే హక్కు వినియోగదారులకి ఉంటుంది. కొన్న వస్తువుకు సంబంధించి సరైన అవగాహన పొందే హక్కు కూడా ఉంటుంది. వస్తువులు, సేవల నాణ్యత, సామర్థ్యం, స్వచ్ఛత, ధర, వున్నక్కు సంబంధించిన సమాచారం తెలుసుకోవచ్చు. సేవా లోపం జరిగితే బ్యాంకింగ్, వైద్య రంగం, విద్యుత్తు, రవాణా, బీమా తదితర సంస్థలపైనా కేసులు వేయవచ్చు.




**వినియోగదారుల సాధికారత..:**
ఈ చట్టంలో వినియోగదారుల హక్కులను కాపాడటం, అనైతిక వ్యాపారాలను అరికట్టడం, సత్వర ఫిర్యాదు పరిష్కార వ్యవస్థను రూపొందించడం వంటి అంశాలున్నాయి. ముఖ్యంగా ఆన్లైన్ క్రయ విక్రయాలు,విక్రయ సంస్థల్ని చేర్చి చట్ట పరిధిని పెంచారు. వినియోగదారులు సాధికారతను కాపాడటంలో ఈ చట్టం కీలక పాత్ర పోషిస్తుందని చెబుతోంది కేంద్రం. ఈ చట్టం కింద కేంద్ర వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థ ఏర్పాటు చేసింది. నిబంధనల ప్రకారం ఈ సంస్థకు సోదాలు, జప్తు చేసే అధికారం ఉంది. అనైతిక వ్యాపారం కొనసాగిస్తూ హక్కులకు భంగం కలిగిస్తున్నట్లు ఫిర్యాదు అందితే కలెక్టరు ద్వారా నివేదిక కోరవచ్చు. హక్కుల పరిరక్షణ కోసం మంత్రిత్వ శాఖకు సిఫార్సు చేయవచ్చు.

**ఎంతవరకు అవగాహన..? :**
కొత్త చట్టంలో జిల్లా కమిషన్ పరిధి కోటి రూపాయల వరకు, రాష్ట్ర కమిషన్ పరిధి రూ.కోటి నుంచి రూ. 10 కోట్లకు, జాతీయ కమిషన్ రూ.10 కోట్లకు పైగా విలువ కలిగిన కేసులను చేపట్టేలా కీలక మార్పులను చేశారు. వినియోగదారులను తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇచ్చే వారిని, అటువంటి ప్రకటనల్లో భాగస్వాములైన వ్యక్తులకు రూ.10 లక్షల వరకు జరిమానా విధించే అధికారం కేంద్ర ప్రాధికార సంస్థకు ఉంది. అదే విధంగా మోసపూరిత ప్రకటనలో పాల్గొన్న ప్రముఖులపై ఇతర వాణిజ్య ప్రకటనల్లో నటించకుండా ఏడాది నుంచి మూడేళ్ల వరకు నిషేధం విధించవచ్చు. జిల్లా స్థాయి కమిషన్లో కొత్తగా వివాదాల పరిష్కారం కోసం మధ్యవర్తిత్వ కేంద్రాలు నెలకొల్పి సత్వర పరిష్కారం కల్పించే అవకాశాన్ని కొత్త చట్టం కల్పిస్తోంది. పరిష్కారం లభించని పక్షంలో జిల్లా స్థాయి కమిషన్, రాష్ట్ర, జాతీయ కమిషన్లకు నివేదిక పంపాల్సి ఉంటుంది.

**హక్కుల ఉల్లంఘన జరిగితే ? :**
నూతన వినియోగదారు చట్టంలో ఆన్లైన్ ఫిర్యాదును స్వీకరించిన 48 గంటల్లో గుర్తించి... నెలలోగా పరిష్కారాన్ని నిర్దేశించారు. వ్యాపార ప్రకటనల ఒప్పందాలు, ఉత్పత్తి జవాబుదారీతనం వంటి అంశాలతో మార్పులు చేయడం వినియోగదారుడికి మేలు కలిగించే పరిణామం. ఈ చట్టంలో వినియోగదారుల హక్కులు, వివాద పరిష్కార ప్రక్రియను స్పష్టంగా పేర్కొనడం, ఫిర్యాదులను ఫాస్ట్ ట్రాక్ ప్రాతిపదికన పరిష్కరించే వీలు కల్పించడం లాంటి కీలక సంస్కరణలున్నాయి. వస్తువులు, సేవల లోపంతో వినియోగదారుడి హక్కుల ఉల్లంఘన జరిగితే సంబంధిత సంస్థలు, విక్రయదారులతో పాటు తయారీదారులూ బాధ్యత వహించేలా నిబంధనలు రూపొందించారు. గతంలో ఏదైనా సమస్య తలెత్తినప్పుడు... ఆ వస్తువు కొన్న ప్రాంతంలోనే కేసు వేయాల్సి ఉండేది. ఇది ఎక్కువ మంది వినియోగదారుల చైతన్యానికి అడ్డుపడే విధంగా ఉందని 2019లో చట్టంలో సరిచేశారు. వస్తువు ఎక్కడ కొన్నా తాము ఉండే ప్రాంతంలో కేసు వేసుకునేలా చట్టాన్ని సవరించారు.

**90 రోజుల్లో పరిష్కారం :**
వినియోగదారుడు వేసే కేసు నిజాయతీతో కూడుకున్నదై ఉండాలి. నష్టపోయినప్పుడే కేసు వేయాలి. వినియోగదారుల ఫోరాలలో బాధితులు వేసిన కేసు 90రోజుల్లో పరిష్కరిస్తారు. ఆసుపత్రుల్లో వైద్య సేవలు సరైన విధంగా అందకపోయినా... భీమా కంపెనీలు పాలసీ డబ్బులు సరైన సమయంలో ఇవ్వకపోయినా... జిల్లా వినియోగదారుల కమిషన్ ను ఆశ్రయించవచ్చు. మానసిక వేదనకు గురి చేసే ఇలాంటి సంస్థలపై ఈ కమిషన్ కఠిన చర్యలు తీసుకుంటుంది. ఏదైనా సమస్య వచ్చినప్పుడు వినియోగదారుడు.. నేరుగా జిల్లా కమిషన్ను ఆశ్రయించకుండా... యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లాలి. పరిష్కారం లభించకపోతే... ఇప్పుడు జిల్లా కమిషన్ ను సంప్రదించాలి. కేసును స్వయంగా ఫిర్యాదుదారే వాదించుకునే వెసులు బాటు కల్పించారు. లేదా సొంత ఖర్చులతో న్యాయవాదిని ఏర్పాటు చేసుకోవచ్చు. అందుకే మేలుకో వినియోగ దారుడా మేలుకో..! నీ హక్కు నువ్వు అడిగితేనే దక్కేది!!




**సుస్థిర జీవన శైలులకు న్యాయమైన మార్పు..:**
మనమందరం వినియోగదారులమే. ఎందుకంటే గర్భంలో నుంచి సమాధి వరకు మనకు ఉత్పత్తులు, సేవలు అవసరమవుతాయి. వినియోగదారులు ప్రధానంగా రెండు ముఖ్యమైన అంశాల్లో న్యాయపరంగా పరిష్కారం పొందవచ్చు. సేవల లోపం, అన్యాయ వాణిజ్య ప్రక్రియలు, జిల్లా వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్లు ప్రస్తుతం వినియోగదారుల పరిరక్షణ చట్టం2019 కింద పనిచేస్తున్నాయి. ప్రధానంగా భీమా రంగంలో పలు రకాల కేసులు వినియోగదారులు ఎదుర్కొంటున్నారు. ఎక్కువగా మరణ భీమా క్లెయిమ్ తిరస్కరణ, సర్వైవల్ బెనిఫిట్లు, ప్రీమియం సర్దుబాటు, పాలసీ పునరుద్ధరణ, పాలసీ కేటాయింపు మొదలైనవి. అదే విధంగా కొనుగోలు చేసిన ఉత్పత్తులపైన సమస్యలు ఎదుర్కొంటున్నారు. టీవీ, ఫ్రిజ్, ఎయిర్ కండిషనర్, ల్యాప్టాప్, గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు, ఆహార పదార్థాలు మొదలైనవి. సేవల పరంగా భీమా,బ్యాంకింగ్, కమ్యూనికేషన్, రవాణా మొదలైన రంగాలలో సేవా పరమైన సమస్యలు లోపం ఎదుర్కొంటున్నారు. సేవా లోపం లేదా అన్యాయ వ్యాపార విధానాలకు గురైన వినియోగదారులు చట్టం ప్రకారం పరిష్కారం పొందవచ్చు. నష్టపరిహారం, చెల్లించిన మొత్తం తిరిగి పొందడం, వడ్డీతో సహా రిఫండ్ పొందడం వంటి హక్కులు వినియోగదారులకు ఉన్నాయి. వినియోగదారులు తమ హక్కులను గౌరవంగా, చట్టబద్ధంగా వినియోగించుకోవాలి. మోసపూరిత వ్యాపార విధానాలకు బలికాకుండా జాగ్రత్తగా కొనుగోలు చేయండి, సేవలను సద్వినియోగం చేసుకోండి.

